తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
30 వార్షికోత్సవం 1996-2026

హనుమంత, గజవాహనాలపై

# ప్రసన్న వేంకటేశ్వర స్వామి




వడమాలపేట, జూన్ 30 ప్రభాతవార్త:

అప్పలాయగుంట శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం ఉదయం శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి హనుమంత వాహనంపై కోదండరాముడు అలంకారంలో భక్తులకు అభయమిచ్చారు. వేకువ జామున సుప్రభాతసేవతో స్వామివారిని మేల్కొలిపి అర్చకులు నిత్యకైంకర్యాలు నిర్వహించారు. ఉదయం 8 గంటలకు కోదండరాముని అలంకారంలో హనుమంతునిపై కొలువుదీరి మాడా వీధుల్లో విహారానికి వెళ్లారు. భక్తులు అడుగడుగునా కర్పూర హారతులు సమర్పిస్తూ స్వామివారి దివ్యరూపాన్ని దర్శించుకుని పులకించి పోయారు. అనంతరం స్నపన తిరుమంజనం జరిగింది. మధ్యాహ్నం 3 నుంచి 4 గంటల వరకు పుణ్యాహవచనం, వసంతోత్సవం నిర్వహించారు. తిరుచ్చి వాహనంపై కొలువుదీరి శ్రీవారు పురవీధుల్లో విహరిస్తుండగా అధికారులు భక్తులు వసంతాలు పోసుకున్నారు. 5 గంటలకు స్వామివారి ఊంజల్‌సేవ జరిగింది. రాత్రి గజవాహనంపై స్వామివారి దివ్యదర్శనం,రాత్రి 6.30 గంటలకు వాహనమండపం చేరుకున్న శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి గజవాహనాన్నిఅధిరోహించారు. స్వామివారికి స్వాగతం పలుకుతూ కళాకారుల నృత్యాలు, కోలాటాలు, విన్యాసాలతో అలరించారు. రాత్రి 9 గంటలకు ఏకాంతసేవ జరిగింది. ఈ కార్యక్రమంలో టీటీడీ డిప్యూటీ ఈవో హరీంద్రనాథ్,ఏఈవో దేవరాజులు, సూపరింటెండెంట్ శ్రీవాణి, ఆలయ అధికారి వేణుగోపాల్, కంకణ భట్టార్ సూర్యకుమారాచార్యులు, తిప్పయాచార్యులు, రమణాచార్యులు, అర్చకులు, శ్రీవారి సేవకులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## నేతలచే సిఎం పర్యటన ప్రాంతాల పరిశీలన

కుప్పం, జూన్ 30 ప్రభాతవార్త



సిఎం చంద్రబాబునాయుడు జూలై 3-5తేదీల్లో కుప్పంలో పర్యటించను న్నారు. కుప్పం పర్యట నలో భాగంగా ఈనెల 4న కుప్పంలో నూత నంగా 117.75కోట్ల వ్యయం తో నిర్మించే మోడల్ బస్‌స్టేషన్‌కు సిఎం చంద్రబాబు శంకుస్థాపన చేస్తారు. అలాగే కుప్పం బసా ్టండ్ వద్ద నిర్వహిం చనున్న బహిరంగ సభలో పాల్గొంటారు. ఈ నేపథ్యంలో మంగళవారం ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత ్నం, పికెఎం ఉడా ఛైర్మన్ డాక్టర్ బిఆర్ సురేష్‌బాబు, సిఎం పిఎ శ్రీకాంత్, కడ సభ్యుడు రాజ్‌కుమార్, మున్సిపల్ ఛైర్మన్ సెల్వరాజ్, కమీషనర్ శ్రీనివాసరావు తదితరులు సిఎం పర్యటన ప్రాంతాలు పరిశీలించి ఏర్పాట్లు పర్యవేక్షించారు. అలాగే బాబు దోభీఘాట్ ప్రాం తంలో ఏర్పాట్లు పరిశీలించి తగు సూచనలు చేశారు.

# కన్నీటి రక్తంలో మామిడి రైతు

- రైతుకు న్యాయం జరిగే వరకు పోరాటం
- తోతాపురి కేజీకి రూ.15 చెల్లించాలని డిమాండ్
- వైకాపా అధ్వర్యంలో జిడినెల్లూరు జైన్ ఫ్యాక్టరీకి సమీపంలో చిత్తూరు-పుత్తూరు రోడ్డుపై బైఠాయించిన వైకాపా నాయకులు, కార్యకర్తలు



జిడినెల్లూరు వద్ద చిత్తూరు-పుత్తూరు రహదారిపై వైకాపా



చిత్తూరు, జూన్ 30 ప్రభాతవార్త:

జిల్లాలోని మామిడి రైతుకు ఈ సీజన్‌లో కన్నీటి నుండి రక్తం వస్తోందని, మామిడి రైతుకు న్యాయం చేయడానికి ప్రభుత్వం సత్వరం స్పందించి చర్యలు తీసుకోవాలని చిత్తూరు, తిరుపతి ఉమ్మడి జిల్లాల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూమన కరుణాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. జిడినెల్లూరు మండలం జైన్ పల్ప్ ఫ్యాక్టరీకి సమీపంలోని చిత్తూరు-పుత్తూరు రహదారిపై మంగళవారం చిత్తూరు, తిరుపతి ఉమ్మడి జిల్లాల వైకాపా అధ్యక్షులు భూమన కరుణాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో వైకాపా నియోజకవర్గ ఇన్‌ఛార్జీలు, వైకాపా నాయకులు, కార్యకర్తలు మామిడి రైతులకు జరుగుతున్న అన్యాయంపై భారీ ధర్నా నిర్వహించారు. ధర్నా నిర్వహిస్తున్న చిత్తూరు, తిరుపతి జిల్లాల వైకాపా అధ్యక్షులు భూమన కరుణాకర్‌రెడ్డితో పాటు మాజీ డిప్యూటీ సిఎం నారాయణస్వామి, మాజీ ఎంపి రెడ్డప్ప, చిత్తూరు, పూతలపట్టు, చంద్రగిరి, జిడినెల్లూరు నియోజకవర్గాల వైకాపా సమన్వయకర్తలు ఎంసి విజయానందరెడ్డి, డాక్టర్ సునీల్‌కుమార్, చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, కృపాలక్ష్మీలను పోలీసులు అడ్డుకోవడంతో కొంత ఉద్రిక్తత నెలకొంది. చిత్తూరు-పుత్తూరు రహదారిలో ట్రాఫిక్‌కు అంతరాయం కలుగడంతో పోలీసులు ధర్నా నిర్వహిస్తున్న వైకాపా నాయకులను రోడ్డుపై నుండి ప్రక్కకు ఈడ్చిపడవేశారు. ఈ ధర్నాను ఉద్దేశించిన చిత్తూరు, తిరుపతి జిల్లాల వైకాపా అధ్యక్షులు భూమన కరుణాకర్‌రెడ్డి మాట్లాడుతూ గతంలో ఎన్నడు ఎదుర్కోని విధంగా మామిడి రైతు ఈ సీజన్‌లో విపత్కర పరిస్థితిని ఎదుర్కొంటున్నాడని, మామిడి రైతును ఆదుకోవాల్సిన సిఎం నారా చంద్రబాబునాయుడు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రభుత్వం సత్వరం మామిడి రైతుకు మద్దతు ధర ప్రకటించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం కేజీ తోతాపురి మామిడికి ప్రభుత్వం రూ.4 ప్రోత్సాహక ధర ప్రకటించిందని, ఫ్యాక్టరీలు కేజీకి రూ.6 చెల్లించాలని ప్రభుత్వం పేర్కొంటున్నప్పటికీ జిల్లాలోని ఏ ఒక్క ఫ్యాక్టరీ కేజీ తోతాపురి మామిడికి రూ.6 చెల్లించడం లేదని ధ్వజమెత్తారు. తోతాపురి మామిడి కేజీకి రూ.15 మద్దతు ధర ప్రకటించాలని కరుణాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. కర్నాటక రాష్ట్రంలో కేంద్ర మంత్రి కుమారస్వామి రాసిన ఒక్క లేఖకు స్పందించిన కేంద్ర ప్రభుత్వం మొదటి దశలో 1.30 లక్షల టన్నుల తోతాపురి మామిడిని కేజీ రూ.17 చొప్పున కొనుగోలు చేస్తుందని ప్రకటించిందన్నారు. చిత్తూరు, అన్నమయ్య, తిరుపతి జిల్లాల్లో మామిడి రైతులు మద్దతు ధర కోసం రోడ్డెక్కి ధర్నాలు చేస్తున్నప్పటికీ సిఎం నారా చంద్రబాబునాయుడు కేంద్ర ప్రభుత్వం నుండి మామిడి కొనుగోలు చేయడానికి ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆయన ధ్వజమెత్తారు. రాష్ట్రంలో సిఎంగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి వున్న సమయంలో తోతాపురి మామిడి కేజీకి రూ.25ను ఫ్యాక్టరీల వద్దనే చెల్లింపులు జరిగేవని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం మామిడి రైతుకు ఫ్యాక్టరీలు కేజీ తోతాపురి మామిడికి రూ.2 నుండి రూ.4 చెల్లిస్తున్నాయని ధ్వమెత్తారు. జిల్లాలో సుమారు 2 లక్షల మామిడి ఫ్యాక్టరీలకు రాకుండా తోటల్లోనే రాలుతుండటంతో మామిడి రైతుకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు. మామిడి రైతుకు తీరని అన్యాయం జరుగుతున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేదని ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు, పూతలపట్టు, జిడినెల్లూరు అసెంబ్లీ నియోజకవర్గాల నుండి పెద్ద ఎత్తున వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మామిడి రైతులు హాజరయ్యారు.

# మా మొర వినండి ...లోకేష్ సారూ!

-కార్యకర్తల అంతర్మథనం



ప్రభాతవార్తన్యూస్‌బృందం-తిరుపతి:

టిడిపి జాతీయ కార్య నిర్వాహక అధ్యక్షుడు,మంత్రి నారా లోకేష్ బుధవారం శ్రీకాళహస్తి నియోజక వర్గం కార్యకర్తల సమావేశంలో పాల్గొంటున్నారు. రేణిగుంట మండలం, యోగానంద కాలేజీ సమీపంలో పాపానాయుడు పేట రోడ్డులో సమావేశం ఏర్పాటు చేస్తున్నారు. మొత్తం1,250 మంది క్రియాశీల కార్యకర్తలతో సమావేశం నిర్వహిస్తున్నారు. ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి నేతృత్వంలో జరిగే సమావేశంలో పార్లమెంటు అధ్యక్షురాలు పనబాక లక్ష్మి ్మ, ప్రధాన కార్యదర్శి సి. దివాకర్ రెడ్డి, జిల్లా గ్రంధాలయ సంస్థ ఛైర్మన్ రెడ్డివారి గురవా రెడ్డి రాష్ట్ర, మండల, క్లస్టర్, బూత్ కమిటీ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు పాల్గొంటారు.అయితే ఇలాంటి సమావేశాల వల్ల ప్రచారం తప్ప ప్రక్షాళన జరిగే అవకాశం లేదని పార్టీ సీనియర్ నేతలు అంటున్నారు. నియోజక వర్గంలో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ఈ సమావేశంలో ఆయనపై విమర్శలు చేసే అవకాశం ఉండదని అంటున్నారు. ఎమ్మెల్యే అనుచరుల నేతృత్వంలో శ్రీకాళహస్తి ఆలయంలో అవకతవకలు జరుగుతున్నాయని, ఇసుక, గ్రావెల్ అక్రమ రవాణా జరుగుతోందని ఆరోపిస్తున్నారు. నియోజకవర్గ సమన్వయ సమావేశానికి విచ్చేస్తున్న యువనేత లోకేష్ విడి విడిగా నేతలు,కార్యకర్తలతో మాట్లాడితే తప్ప తమ మనసులోని ఆవేదన చెప్పుకోలేమని పలువురు బాహాటంగా వ్యాఖ్యానిస్తున్నారు. పార్టీకి ప్రాణసమానులైన కార్యకర్తల మనోగతం తెలుసుకోకుండా సాగే ఇలాంటి సమావేశాల వల్ల ప్రయోజనం శూన్యమనే అంటున్నారు. కాగా సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలం, ఇంచార్జి శంకర్ రెడ్డిపై తీవ్రమైన అవినీతి ఆరోపణలు ఉన్నాయి. చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నానీ పై ఇటీవలే బిజెపి నేత మేడసాని పురుషోత్తమ నాయుడు తీవ్రమైన ఆర్థిక అభియోగాలు చేశారు. గతంలో జనసేన నేత తపసి మురళి రెడ్డికూడా ఎమ్మెల్యేపై తీవ్ర విమర్శలు చేశారు. ఇలాంటి సమస్యలను పరిశీలించి పరిష్కరించ వలసిన అవసరం లోకేష్ పై ఉందని అంటున్నారు. అలా కాకుండా ఏక పక్ష ఉపన్యాసాలు, ఫోటో సెషన్ ల వల్ల పెద్ద ప్రయోజనం లేదంటున్నారు.

## సీఎం జిల్లాలో మూడు రోజుల పర్యటన

### అన్ని శాఖలు సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్

5లో

# సిఎం సభాస్థలిని జిల్లా ఉన్నతాధికారుల పరిశీలన




ఓబులవారిపల్లి, జూన్ 30 ప్రభాతవార్త

ఓబులవారిపల్లి మండలం ముక్కావారిపల్లి గ్రామపంచాయతీలో కేంద్ర ప్రభుత్వం జూలై నెల రెండవ తేదీ నూతనంగా ప్రారంభిస్తున్న వి బి జి రాంజీ గ్రామీణ పథకానికి ప్రారంభోత్సవానికి రానున్న ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కేంద్ర మంత్రులు రానున్న శుభ సందర్భంగా కొన్ని రోజులుగా మరియు మంగళవారం తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు మరియు స్పెషల్ అధికారులు స్థలాన్ని పరిశీలించారు. సభ ఏర్పాట్లు ఎలా జరుగుతున్నాయి వాటి పనితీరు వీఐపీ క్యాడర్ మరియు వాహనాలు నిలుపుదల భోజనాలు తదితర వసతులు పోలీస్ బందోబస్తు. మ్యాపులను పరిశీలించి ఉన్నతాధికారులు కూడా ఛైర్మన్ టిడిపి ఇన్చార్జ్ ముక్కారూపానంద రెడ్డి. రైల్వే కోడూరు శాసనసభ్యులు ఆరవ శ్రీధర్ యువ నాయకులు ముక్కా సాయి వికాస్ రెడ్డి. మొక్క వరలక్షి ్మ. ల ఆధ్వర్యంలో క్షుణ్ణంగా సభ జరుగు స్థలాన్ని సభా ప్రాంగణాన్ని పరిశీలించారు అన్ని విధాలుగా అధికారులకు పలు సలహాలు సూచనలు ఇచ్చి ఎక్కడ ప్రజలకు ఇబ్బంది జరగకుండా బా రికార్డ్స్ ఫిట్టింగ్ టెంట్లు ఎక్కడ వేయాలి తదితర పనులను పరిశీలించారు దగ్గరుండి ముక్క కుటుంబీకులు పనులను సక్కబెట్టారు ఈ పర్యవేక్షణలో పలువురు కోటమి నాయకులు రైల్వే కోడూరు కార్యకర్తలు నియోజకవర్గ నాయకులు మండలాల నాయకులు పర్యవేక్షణలో ఉన్నారు ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు తాతంశెట్టి నాగేంద్ర జోగినేని చిన్నమని ప్రసాద్ కూటమి నాయకులు తల్లి వెంకటరమణారెడ్డి కార్య పరిశ్రమల శాఖ ఛైర్మన్ కేకే చౌదరి మాజీ ఎమ్మెల్సీ భత్యాల చంగల్ రాయుడు అక్బర్ బాషా సినిమాల మల్లికార్జునెడ్డి బత్తిన వేణుగోపాల్ రెడ్డి తమ్మిద తిరుపాలు తోట చంద్రశేఖర్ నాగినేని రమేష్ నాయుడు కావుటూరి గజేంద్ర నాయుడు కోటి నాయుడు శివయ్య నాయుడు సుబ్బరాయుడు గునిపాటి కిరణ్ కుమార్ అనములగుండం చంద్రమోహన్. గున్నిపాటి చిన్న రాయుడు గునిపాటి వేణు చరణ్ రెడ్డిపల్లి రమణ రామచంద్ర నాయుడు శ్రీనివాసులు జనసేన నాయకులు అధికారులు ఆర్డీవో రామ్మోహన్ డిఎస్పి శ్రీనివాసరావు సిఐ శ్రీనివాసులు ఎస్సై సుజన్ కుమార్ తాసిల్దార్ సిద్దేశ్వర రావు ఎంపీడీవో రాజేంద్రన్ యుపిఆర్డి రామ మోహన్ రెడ్డి ఉపాధి హామీ అధికారులు ట్రాన్స్కో అధికారులు పంచాయతీరాజ్ అధికారులు అన్ని శాఖలపాల్గొన్నారు.

# ఎమ్మెల్యే నాని వ్యాఖ్యలపై రాజకీయ కలకలం!

**ఫోన్ ఆడియో లీక్‌తో చంద్రగిరి రాజకీయాల్లో ఉద్రిక్తత .. రిటైర్డ్ జడ్జిపై అనుచిత వ్యాఖ్యలంటూ వైఎస్సార్‌సీపీ తీవ్ర విమర్శలు**



తిరుపతి రూరల్, జూన్ 30 ప్రభాతవార్త :

చంద్రగిరి నియోజకవర్గ రాజకీయాల్లో తాజా ఫోన్ సంభాషణ వివాదం తీవ్ర చర్చకు దారి తీసింది. పులివర్తి నాని, లోకేష్ రెడ్డి మధ్య జరిగినట్లు చెప్పబడుతున్న ఫోన్ సంభాషణ ఆడియో బయటకు రావడంతో రాజకీయ వర్గాల్లో అలజడి నెలకొంది. ఈ ఆడియోను ప్రజల్లోకి తీసుకువచ్చిన చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, ప్రజాప్రతినిధి నోట ఇలాంటి పదజాలం వినిపించడం తీవ్ర ఆందోళన కలిగిస్తోందని విమర్శించారు. మోహిత్ రెడ్డి మాట్లాడుతూ, అధికారంలో ఉన్న వ్యక్తి మాటల్లో బాధ్యత, సంయమనం అవసరమని, కానీ ఈ ఘటనలో అవి కనిపించలేదని అన్నారు. రిటైర్డ్ న్యాయమూర్తిపై కూడా అనుచిత పదజాలం వినిపించడం ప్రజాస్వామ్య వ్యవస్థల పట్ల గౌరవం లేకపోవడాన్ని సూచిస్తోందని వ్యాఖ్యానించారు. గత ఐదేళ్ల పాలనలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రాజకీయ ప్రత్యర్థులపై వ్యక్తిగత దూషణలు లేదా బెదిరింపులకు తావివ్వలేదని ఆయన స్పష్టం చేశారు. మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కాలంలో ఇలాంటి సంఘటనలు ఎప్పుడైనా జరిగాయా అని ప్రశ్నించారు. గతంలో తన వ్యక్తిగత సమస్యల పరిష్కారంలో సహాయం తీసుకున్న విషయాలను ఇప్పుడు ఎందుకు విస్మరించారని కూడా నిలదీశారు. అలాగే, తమ భూమి హక్కుల కోసం పోరాడుతున్న వృద్ధ దంపతులను జైలుకు పంపిస్తామని బెదిరించడం వంటి ఆరోపణలు తీవ్రంగా ఉన్నాయని, ఇది అధికార దుర్వినియోగానికి ఉదాహరణగా నిలుస్తుందని అన్నారు. ప్రతిపక్షాలు ప్రశ్నిస్తే కేసులు పెట్టడం, బెదిరింపులకు దిగడం వంటి చర్యలు ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శించారు. మరోవైపు, ఎమ్మెల్యే అనుచరులతో సంబంధం ఉన్న భూ వ్యవహారాలపై కూడా ఆయన ఆరోపణలు చేశారు. మల్లవరం ప్రాంతంలో కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూమి ఆక్రమణకు సంబంధించిన ఆధారాలు తమ వద్ద ఉన్నాయని, దీనిపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. చంద్రగిరి ప్రాంతంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలపై వైఎస్సార్‌సీపీ నిరవధికంగా ప్రజా పోరాటం కొనసాగిస్తుందని మోహిత్ రెడ్డి ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు దామినేటి కేశవులు, చెంచు మోహన్ యాదవ్, చరణ్ రెడ్డి, రఫీలు తదితరులు పాల్గొన్నారు.

మామిడి రైతుల పట్ల

# వైసిపి మొసలి కన్నీరు

### పెద్దిరెడ్డి ఇంటి ముందు ధర్నా చేయండి

### ఎమ్మెల్యే గాలి భానుప్రకాశ్



పుత్తూరు(నగరి), జూన్ 30 ప్రభాతవార్త :

చిత్తూరు జిల్లా మామిడి రైతుల సమస్యలపై వైఎస్సా ఆర్ కాంగ్రెస్ పార్టీ మొసలి కన్నీరు కారుస్తోందని ఎమ్మెల్యే గాలి భానుప్రకాశ్ విమర్శించారు. వైసిపి నాయకులకు మామిడి రైతుల పట్ల చిత్తశుద్ధి వుంటే వాళ్ల పార్టీకి చెందిన మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి జ్యూస్ ఫ్యాక్టరీ ముందు ధర్నా చేయాలని సూచించారు. మంగళవారం నగరి టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా మామిడి రైతులను కూటమి ప్రభుత్వం ఆదుకుంటోందని తెలిపారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. మామిడి రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు చేపడుతోందన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో మామిడి రైతులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. మామిడి రైతులకు తగిన మద్దతు ధర కల్పించడంలో అప్పటి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ప్రస్తుతం రైతులకు న్యాయం చేయాలనే సంకల్పంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తున్నప్పటికీ, వైసిపి నాయకులు దురుద్ధేశ్యపూర్వకంగా గందరగోళం సృష్టిస్తూ రైతుల సంక్షేమాన్ని అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. వైసిపి నాయకులు చేస్తున్న దుష్ప్రచారాన్ని నమ్మొద్దని రైతులను కోరారు. రైతులు అప్రమత్తంగా వుండి వాస్తవాలు గ్రహించాలని విజ్ఞప్తి చేశారు. వైసిపికి చెందిన పెద్దిరెడ్డికి మామిడి గుజ్జు పరిశ్రమలు వున్నప్పటికీ వాటి నిర్వహణ లేదా రైతుల సమస్యలపై వారు స్పందించకుండా కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేయడం వింతగా వుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో రైతుల నుంచి దోచుకున్న సొమ్మును రైతుల సంక్షేమానికి వినియోగించి వుంటే బాగుండేదన్నారు. వైసిపి పాలనలో జరిగిన విధ్వంసం చాలదన్నట్టుగా కూటమి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమాన్ని అడ్డుకుని మరింత నాశనం చేయాలనుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారం కోల్పోయినా వైసిపి నాయకుల ఆలోచన విధానంలో మార్పు రాలేదని... దౌర్జన్యాలు, దోపిడీలు, భయభ్రాంతులకు గురిచేసే రాజకీయాలనే ఆ పార్టీ నాయకులు ఇప్పటికీ చేస్తున్నారని విమర్శించారు. రైతులు అప్రమత్తంగా వుండి వైసిపి నాయకుల కుయుక్తులను ప్రజాస్వామ్య పద్ధతిలో తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. సమావేశంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎస్వీయూలో నకిలీ బిల్లుల దందా..

**జువాలజీ అకాడమిక్ కన్సల్టెంట్ దాసరి శంకర్ అరెస్ట్ ! ఎస్వీయూలో తవ్వేకొద్దీ కదులుతున్న నకిలీ బిల్లుల డొంక**

**వెనుక పెద్ద నెట్‌వర్క్ ఉందన్న అనుమానాలు.. రాళ్లపల్లి జంక్షన్ వద్ద దొరికిపోయిన ఏ2 నిందితుడు**




తిరుపతి విద్య జూన్ 30 ప్రభాత వార్త

యస్వీయూ లో నకిలీ స్టాంపులు, తప్పుడు బిల్లుల సాయంతో విద్యార్థుల నుంచి పెద్ద ఎత్తున నగదు కాజేసిన భారీ అవినీతి వ్యవహారం కలకలం రేపుతోంది. ఈ కుంభకోణానికి సంబంధించి వర్సిటీలో అవుట్‌సోర్సింగ్ జువాలజీ అకాడమిక్ కన్సల్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న దాసరి శంకర్‌ను ఎస్వీ యూనివర్సిటీ పోలీసులు మంగళవారం నాడు అరెస్ట్ చేశారు. విశ్వవిద్యాలయంలోని విద్యార్థుల నుంచి నకిలీ స్టాంపులు, తప్పుడు రశీదులను సృష్టించి అధికారికంగా కాకుండా సొంత ఖాతాల్లోకి నగదు కాజేసినట్లు వర్సిటీ ఉన్నతాధికారి ఆచార్య భూపతి నాయుడు పోలీసులకు రాతపూర్వక ఫిర్యాదు చేశారు. దీనిపై తక్షణమే స్పందించిన పోలీసులు క్రైమ్ నెంబర్ 54/2026 కింద గట్టి సెక్షన్లతో కేసు నమోదు చేసి దర్యాప్తును వేగవంతం చేశారు.ఈ అవినీతి దందాలో ఏ2 నిందితుడిగా ఉన్న దాసరి శంకర్ పోలీసుల నిఘా నుంచి తప్పించుకునేందుకు ప్రయత్నించగా, రాళ్లపల్లి జంక్షన్ వద్ద పోలీసులు అతడిని చాకచక్యంగా అదుపులోకి తీసుకుని, అనంతరం కోర్టులో ప్రవేశపెట్టి రిమాండ్‌కు తరలించారు. విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న విశ్వవిద్యాలయంలో ఇలాంటి నకిలీ బిల్లుల దందా వెలుగుచూడటం వర్సిటీ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ కేసుపై ఎస్వీ యూనివర్సిటీ ఇన్‌చార్జి సీఐ రామకృష్ణ మాట్లాడుతూ.. ప్రాథమిక విచారణలో ఈ అక్రమ వసూళ్ల వెనుక ఒక పెద్ద నెట్‌వర్క్ ఉన్నట్లు అనుమానిస్తున్నామని తెలిపారు. ఈ కుంభకోణంలో మరికొంతమంది కీలక వ్యక్తుల హస్తం ఉన్నట్లు ఆధారాలు లభించాయని, విచారణ ముమ్మరం చేసి ఆ సూత్రధారులను కూడా త్వరలోనే అరెస్టు చేస్తామని ఆయన స్పష్టం చేశారు.

1 -7Pg9th cheli:1 -7Pg9th cheli.qxd 6/30/2026 11:00 PM Page 1



# ఐ మేకప్‌తో జాగ్రత సుమీ !



మేకప్ ఇది మనల్ని రోజంతా అందంగా కనిపించేలా చేసినా రాత్రి పడుకునే ముందు మాత్రం దీన్ని పూర్తిగా తొలగించక తప్పదు. లేదంటే వివిధ రకాల చర్మ సౌందర్య సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది. ఐ మేకప్ విషయంలోనూ ఇది వర్తిస్తుందంటూన్నారు నిపుణులు. ఒక బద్ధకంతో కంటికి వేసుకున్న మేకప్ తొలగించకపోతే మాత్రం కళ్ల కింద నల్లటి వలయాలు, కంటికి సంబంధించిన ఇన్ఫెక్షన్లు తప్పవంటు న్నారు. మరి, ఇంతకీ పడుకునే ముందు ఐ మేకప్ తొలగించుకోకపోతే ఎలాంటి సమస్యలొస్తాయి? దీన్ని సరైన పద్ధతిలో తొలగించుకోవడమెలా? తెలుసుకుందాం.. వివిధ పనుల రీత్యా అలసిపోయి ఇంటికి చేరుకోవడం, ఆలస్యమవడం. ఇలా కారణమేదైనా రాత్రయ్యేసరికి ఒక రకమైన బద్ధకం ఆవహిస్తుంటుంది. దీంతో ఏదో పైపైన మొహం కడిగేసుకొని మేకప్ సంగతి రేపు చూసుకుందాంలే అనుకుంటారు చాలామంది. అయితే ఈ అజాగ్రత్తే లేనిపోని కంటి సమస్యల్ని తెచ్చిపెడుతుంది.

**చర్మ అలర్జీలు తప్పవు..** కంటి మేకప్ తొలగించుకోకుండా ఏదో పైపైన శుభ్రం చేసుకొని పడుకుంటుంటారు కొంతమంది అమ్మాయిలు. దీనివల్ల రాత్రి మనకు తెలియకుండానే కళ్లు దురద పుట్టచ్చు. నలపచ్చు దాంతో మేకప్ కళ్లలోకి చేరుతుంది. అలాగే అటు ఇటూ దొర్లే క్రమంలో దిండ్లు, బెడ్‌షిట్స్‌కి సైతం మేకప్ అంటుకుంటుంది. అక్కడి నుంచి చర్మం పైకి చేరి లేనిపోని ఇన్ఫెక్షన్లకు కారణమవుతుంది. కాబట్టి ఈ సమస్యలన్నీ తలెత్తకూడదంటే కాస్త ఓపిక చేసుకొని ఐ మేకప్‌ని తొలగించుకోవడం మంచిది.

**మస్కారా తొలగిస్తున్నారా? ...**కనురెప్పల్ని తీర్చి దిద్దుకోవడానికి, వాటిని వంపులు తిరిగేలా చేయడానికి మస్కారా వాడడం మనకు అలవాటే అయితే ఇది రెప్పలకు మందంగా అంటుకొని.. వాటిని అలాగే బిగుసుకుపోయేలా చేస్తుంది. తద్వారా కనురెప్పల్లోని నూనె గ్రంథులు మూసుకు పోతాయి. ఇక రాత్రంతా కూడా మస్కారా పెట్టుకొని ఉండడం వల్ల రెప్పలకు తేమ అదక అవి తమ సహజత్వాన్ని కోల్పోతాయి. పెళుసుబారిపోయి తెగిపోయే ప్రమాదమూ లేకపోలేదు. ఇదిలాగే కొనసాగితే కనురెప్పలు క్రమంగా పల్చ బడి కంటి అందం దెబ్బ తింటుంది. కాబట్టి రాత్రి ఇంటికి చేరుకున్న తర్వాత మస్కారాను పూర్తిగా తొలగించుకోవడం మంచిది.



**నల్లటి వలయాలొస్తాయ్ !** .రోజంతా అలసి పోయిన శరీరం రాత్రి పడుకున్నప్పుడు విశ్రాంతి తీసుకున్నట్లే. కళ్లు రాత్రిపూట రిలాక్స వుతాయి. ఈ క్రమంలో కళ్ల చుట్టూ ఉండే చర్మకణాలు యాక్టివేట్ అయి అక్కడ చర్మాన్ని రిపేర్ చేసుకుంటాయి. అయితే రాత్రి పూట మేకప్ తొలగించకుండా అలాగే పడుకోవడం వల్ల దీనిలోని రసాయనాలు ఈ కణాలు పనితీరును అడ్డుకుంటాయి. తద్వారా కళ్ల కింద నల్లటి వలయాలు, కంటి చుట్టూ వాపు.. వంటి సమస్యలొస్తాయి. ఫలితంగా చిన్న వయసులోనే వృద్ధాప్య ఛాయలు అలుముకుంటాయి. కాబట్టి రాత్రి పూట కళ్లకు వేసుకున్న మేకప్ తొలగించి వాటికి కాస్త సాంత్వన ఇవ్వడం మంచిదంటున్నారు నిపుణులు.

# చిరు ప్రాయంలోనే అద్భుత ధారణ !



చిరుప్రాయంలోనే ప్రపంచంలోని వివిధ దేశాల పేర్లు, వాటి రాజధానులు పేర్లు వాటి నైసర్గిక స్వరూపం చెప్పే పిల్లల్ని చూసాం. తాజాగా ఆంధ్రప్రదేశ్‌లోని మోపిదేవి కొక్కిలిగడ్డకి చెందిన ఓ చిన్నారి భౌతిక శాస్త్రంలో తారసిల్లే మూలకాల చరిత్రను ఒడిసిపట్టింది. పెద్ద పెద్ద చదువులు చదివిన వారు సైతం ఒక్కోసారి ఫలానా మూలకమంటే తలబద్దలు గొట్టుకుంటే తప్ప దాని సమాధానం బయటకురాదు. కానీ చిన్నతనంలోనే మంచి ధారణలో వాటి సంగతి తేల్చేసిన చిన్నారిని అభినందించాల్సిందే ఆమె చదువుతున్నది ఐదో తరగతి. భౌతిక శాస్త్రంలో ఎలిమెంట్స్ పట్టిక ఎదురుగా పెట్టుకున్నా వాటిని చదవడానికి మాట తడబడుతుంది. కానీ ఆ చిన్నారి అందరినీ ఆశ్చర్యం గొలిపేలా మూలకాల పేర్లు చకాచకా చెప్పేసింది.

# బుట్టని మడతపెట్టి .. !

సాధారణంగా డీప్‌ఫ్రై లాంటివి చేయాల్సి వచ్చినప్పుడు ఒక్కోసారి ఆహార పదార్థాలు విడి పోయి నూనెంతా పాడవుతుంటుంది. అలాకాకుండా ఉండాలా? అయితే, ఈ డీప్ ఫ్రై బాస్కెట్‌ను తెచ్చేసుకోండి. దీంతో ఫ్రెంచ్ ఫ్రైస్, చికెన్ ఫ్రై.. లాంటివి చేసుకోవచ్చు.అంతేకాదు, కూరగాయలను ఉడికించుకోవాల్సి వస్తే, ఇది స్టీమర్‌లానూ పనిచేస్తుంది. పని అయ్యాక, డిటర్జెంట్‌తో శుభ్రపరుచుకుని, మెత్తని క్లాత్‌తో తుడిచేస్తే సరి. పైగా ఇది ఫోల్డబుల్ ఫ్రైయర్ కాబట్టి, భద్రపరచాలంటే ఎక్కువ చోటూ అవసరం లేదు. మడతపెట్టేసి కబోర్డులో చిన్న స్థలంలో కూడా పెట్టుకోవచ్చు. స్టెయిన్‌లెస్ స్టీల్‌తో తయారుచేసిన ఇది ఎక్కువకాలం మన్నుతుంది కూడా.



మనం దైవ గ్రంధాల కన్న ఇతరత్ర గ్రంధాలు బాగా చదువుతాం. దైవ గ్రంధాలు చదవటం వల్ల భక్తి భావం ఏర్పడుతుంది. హిందూ ధర్మంలో చాలా గ్రంధాలు ఉన్నాయి. అలాగే అన్ని మతాల లోను ఉన్నాయి. కాకపోతే హిందువులు భగవద్గిత ప్రామాణిక గ్రంధంగా భావిస్తారు. అలాగే క్రైస్తవులు పరిశుద్ధ బైబిల్ ను ప్రామాణికంగా తీసుకున్నారు.

# భక్తికి మార్గం

మహమ్మదీయులు దివ్య ఖురాన్‌పరమ పవిత్రంగా చూసుకుంటారు. ఇక బౌద్ధులు, జైనులు, పార్శీలు తమ మత గ్రంధాలనే చదువుతారు. ఏది చది వినా అన్ని గ్రంధాలు చెప్పేది ప్రేమ, జాలి, కరుణ మొదలగునవి. ఇక్కడ మాదే గొప్ప గ్రంధం అనే బేషాజాలు పోవాలి. ప్రతి గ్రంధ రాజంలోను శాంతి, ప్రేమ ఉంది. అదే మనకు కావాల్సింది. నేడు మానవుడు, విశ్వంలోని అన్ని దేశాలు శాంతి కోసం తపిస్తున్నాయి. మంచిదే దేశాల మధ్య శాంతి, ప్రేమ ఇచ్చి, పుచ్చుకునే ధోరణి ఉండాలి. ఒకరిని తక్కువ, మరొకరిని ఎక్కువ ఏ గ్రంధం చూడదు. అలా చూస్తే అవి ఎన్నటికి ఉత్తమ గ్రంధాలు కాలేవు. మనం ఏ గ్రంధం పఠి చిన అందరి కొరకు ప్రార్థన చేయాలి. అప్పుడే మత మ్నౌఢ్య ఉండదు. అందరూ, విశ్వం లోని అన్ని దేశాలు సంక్షేమ దిశగా ప్రగతి మార్గంలో పయనించడమే ఉత్తమ గ్రంధాల లక్ష్యం. సర్వ మతాల సారం ఒకటే అనే విషయం మనకు అవగతమే.

# పనీర్ మంచిదే కానీ ?



చాలామందికి చాలా ఇష్టమైంది పనీర్. దీంతో చేసిన కూరలు, స్నాక్స్.. ఏవైనా మహత్తరంగా ఉంటాయి. పనీర్ రుచే కాదు, బలం కూడా. అయితే మార్కెట్లో దొరుకుతున్న పనీర్ మంచిదో కాదో తప్పకుండా తెలుసుకోవాలి. ఎలాగంటారా? అందుకు ఐదు మార్గాలున్నాయి.

- అసలు పనీర్‌ను చూడగానే అర్థమైపోతుంది. అది మంచిదో కాదో. తాజా పనీర్ తెల్లగా లేదా క్రీమ్ రంగులో ఉంటుంది. ముదురు పసుపు రంగులో ఉన్నా లేదా మొత్తం ఒకే రంగులో కాకుండా..కొంత ఒక రంగులో, మరికొంత ఇంకో రంగులో ఉన్నా.. అది స్వచ్ఛమైందికాదని గ్రహించాలి.
- ఓ చిన్న ముక్కను నలిపి చూస్తే కొద్ది మెత్తగా తగులుతుంది. నాణ్యమైంది మరీ మెత్తగా లేదా మరీ గట్టిగా ఉండదు.
- . వాసన చూస్తే తెలిసీ తెలియనట్టుగా కొద్దిగా పాల మిఠాయి వాసన వస్తుంది. అలా కాకుండా గాఢమైన లేదా పుల్లటి వాసన వచ్చిందంటే స్వచ్ఛంగా లేదన్నమాట.
- పనీర్ ముక్కను నీళ్ల గ్లాసులో వేస్తే.. మంచిదైతే మునిగిపోయి, అడుగున చెక్కుచెదరకుండా ఉంటుంది. కల్తీది కరిగిపోతుంది లేదా విరిగిపోతుంది.
- పనీర్‌ను నూనె లేకుండా పెనం మీద వేడి చేయండి. మంచిదైతే ఆకారం మారదు. కొద్దిగా తేమ బయటికొస్తుంది. అదే కల్తీ పనీర్ అయితే కరిగిపోతుంది లేదా అందులోంచి చాలా నీరు వస్తుంది.

# బర్నవుట్ నుంచి బయటకు !



ఆఫీసు వర్క్ చేస్తున్నప్పుడు ఆకస్మాత్తుగా మధ్యలో పని ఆపేయాలని పిస్తుంది. రొటీన్‌గా అనిపించి తీవ్ర ఒత్తిడికి లోనవుతుంది. దీన్నే బర్నవుట్ అంటున్నారు నిపుణులు. ఇందులోంచి బయటపడే మార్గాలను సూచిస్తున్నారు. ప్రస్తుతం పనిలో వేగాన్ని పెంచుకోవడం అనివార్య మైంది. పోటీ కూడా పెరిగింది. అయితే ఈ వేగానికి అతిచేరువలోనే బర్నవుట్ పొంచి ఉంటుంది. ఈ రెండింటి మధ్య సన్నని గీత ఉంటుంది. మొత్తం పనిని వేగంగా పూర్తిచేయాలని ప్రయత్నిస్తూ, తెలియకుండానే మెదడుకు ఒత్తిడి కలిగిస్తాం. పనిలో ఇలా కాస్తంత కూడా విరామం లేకుండా నిరంతరం వేగంగా కొనసాగించుకుంటూ పోతే క్రమేపీ అది అలసట. ఒత్తిడికి దారి తీస్తుంది. దీంతో పనిపే నిర్లిప్తత మొదలవు తుంది. అశ్రద్ధచేస్తే ఈ స్థితి దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలకు దారితిసే ప్రమాదం ఉంది.

**విభజించాలి:** విధుల్లో భాగంగా ఉత్సాదకత పెరిగేలా జాగ్రత్త పడుతూనే ప్రాముఖ్యతను బట్టి పనులను విభజించగలిగే నైపుణ్యాలను పెంచుకోవాలి. ఇతరులు చేయగలిగేవాటిని వారికే అప్పగించాలి. వాటిని పర్యవేక్షిస్తే పనిభారం తగ్గు తుంది. మానసిక ఒత్తిడి దూరమవు తుంది. తక్షణం కాకపోతే.. కొన్ని పనులు ముఖ్య మైనవే అయినా.. వెంటనే చేయాల్సిన అవసరం ఉండదు. దీర్ఘకాలిక లక్ష్యాలు కోసం పూర్తి చేయాల్సిన ప్రాజెక్టు లుంటాయి. వీటిని వ్యూహాత్మకంగా, ప్రణాళికా బద్ధంగా చేయాలి. దీనికంటూ రోజూ కొంత సమయాన్ని కేటా యించు కోవాలి. ప్రశాంతంగా పూర్తి చేసే పనుల్లో సత్ఫలితా లుంటాయి.

**ప్రతిరోజూ ..** ఆఫీసుకు రాగానే ఆ రోజు చేయాల్సిన పనులను అత్యవసరం, అవసరం అంటూ విభజించు కోవాలి. వాటిని ప్రణాళికమేరకు పూర్తిచేయగలగాలి. ఆరోగ్యకరమైన జీవనశైలి ధ్యానం, వ్యాయామాలకు చోటివ్వాలి.

# తెలుగు చిత్రసీమలో అజాతశత్రువు





తెలుగు రాష్ట్రాల్లో ఆ పేరు తెలియని వారుండరు. ఆయన అసలు పేరు రాజాబాబు. కానీ మురళీమోహన్ గానే ప్రేక్షకులకు పరిచయం..ఐదు దశాబ్దాలకు పైగా సినీ రంగంలో ఆయన తనదైన ముద్ర వేశారు. నటుడిగానే కాకుండా నిర్మాతగా కూడా ఎన్నో సందేశాత్మక చిత్రాలను అందించారు. 'జగమే మాయ' చిత్రంతో నటుడిగా అరంగేట్రం చేసిన మురళీ మోహన్, క్రమశిక్షణ గల నటుడిగా పేరు తెచ్చుకుని 350కి పైగా సినిమాల్లో నటించారు. చిత్ర రంగానికి ఆయన చేసిన సేవలకు గాను ఆయనకు కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డును ప్రకటించింది.. హీరోగా ,సహాయ నటుడిగా రాణించి తన బహుముఖ ప్రజ్ఞను చాటు కున్నారు. ఆయన నటించిన సినిమాల్లో కుటుంబ విలువలకు పెద్దపీట వేయడం వల్ల మహిళా ప్రేక్షకులు ఆయనను బాగా ఆదరించారు. చిన్న నిర్మాతల హీరోగా ఎదిగారు. తెలుగు చిత్రసీమలో అజాతశత్రువుగా పేరు పొందిన అతికొద్ది మందిలో మురళీ మోహన్ ఒకరు. నిర్మాతగా ఆయన స్థాపించిన జయభేరి ఆర్ట్స్ బ్యానర్ టాలీవుడ్‌లో ఎన్నో క్లాసిక్ సినిమాలకు వేదికైంది. ఈ సంస్థ ద్వారా ఆయన నిర్మించిన సినిమాలు బాక్సాఫీస్ వద్ద విజయం సాధించడమే కాకుండా జాతీయ స్థాయిలో కూడా గుర్తింపు పొందాయి. ఆయనకు పద్మశ్రీ అవార్డు రావడంతో ఫిలిం క్రిటిక్స్ అసో సియేషన్ ఫిలిం ఛాంబర్‌లో మీట్ ది ప్రెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మురళీ మోహన్ మాట్లాడుతూ... ఎన్నో సందర్భాల్లో మేము ప్రెస్ మీట్లు పెట్టాము పాత్రికేయులు వచ్చేవారు. మా సినిమాల గురించి రాసేవారు. చాలా చక్కటి కవరేజ్ ఇచ్చేవారు. ఎప్పుడూ కూడా నెగిటివిటీ రాసేవారు కాదు. అంతా మంచిగా రాసేవారు. ఫిలిం ఇండస్ట్రీకి ఫిలిం క్రిటిక్స్‌కి ఎప్పటి నుంచో కొంత అనుబంధాలు ఉన్నాయి. కేవలం టాలీవుడ్‌లో మాత్రమే కాదు. ఏ భాషలోనైనా క్రిటిక్స్‌కి ఇండస్ట్రీకి చాలా అవినాభావ సంబంధాలు ఉంటాయి. క్రిటిక్స్ వారు పిలిచి ఇంత పెద్ద కార్యక్రమం చేయడం నాకు చాలా ఆనందంగా ఉంది.ప్రెసిడెంట్ బత్తుల ప్రసాద్ మాట్లాడుతూ.. .మురళీ మోహన్‌గారి అసలు పేరు రాజాబాబు. మాకు ఇంత మంచి అవకాశాన్ని కల్పించినందుకు ఆనందంగా ఉంది. ఆయనకు అవార్డు రావడం చాలా గర్వంగా ఫీలవుతున్నాను అన్నారు. జనరల్ సెక్రటరీ సురేష్ కొండేటి మాట్లాడుతూ.. .సినిమా పాత్రికేయులు అందరూ హ్యాపీ. ఈ సన్మానికి ఒప్పుకున్నందుకు చాలా ఆనందంగా ఉంది.

## తెర

# 'రంభ ఊర్వశి మేనక' ఫస్ట్ లుక్ రిలీజ్



విభిన్నమైన కథలు, మంచి కంటెంట్ చిత్రాలతో ఎప్పటి కప్పుడు తనను తాను కొత్తగా ఆవిష్కరించు కుంటూ వస్తున్న కామెడీ కింగ్ అల్లరి నరేష్, తనను స్టార్ హీరోగా నిలబెట్టిన కామెడీ జానర్‌లో మరో సారి సందడి చేయడానికి సిద్ధమ య్యారు. ఆయన నటిస్తున్న 65వ చిత్రం Naresh65కు చంద్ర మోహన్ చింతాడ దర్శకుడు. అన్నపూర్ణ స్టూడియోస్, హాస్య మూవీస్ బ్యానర్లపై రాజేష్ దండా, నిమ్మకాయల ప్రసాద్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. అల్లరి నరేష్ పుట్టినరోజు సందర్భంగా చిత్ర బృందం ఈ సినిమా టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేసింది. 'రంభ ఊర్వశి మేనక' అనే ఆసక్తికరమైన టైటిల్, ఆకట్టుకునే ఫస్ట్ లుక్‌తో ఈ చిత్రం అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఇది ఇంతకు ముందెన్నడూ చూడని రీతిలో అద్భుతమైన వినోదాన్ని పంచే ఫాంటసీ కామెడీ చిత్రంగా వుండబోతుంది. ఈ చిత్రంలో వెన్నెల కిషోర్, నరేష్ వి.కె., శ్రీనివాస్ రెడ్డి, మురళీధర్ గౌడ్, ఇతర ప్రముఖ నటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. వీరంతా తమ కామెడీ టైమింగ్‌తో ప్రేక్షకు లను కడుపుబ్బా నవ్వించేందుకు సిద్ధమవుతున్నారు. అనుభవజ్ఞులైన సాంకేతిక నిపుణులు ఈ చిత్రానికి పని చేస్తున్నారు, రామ్ రెడ్డి సినిమాటోగ్రఫీని నిర్వహించగా, చైతన్ భరద్వాజ్ సంగీతం సమకూరుస్తున్నారు. బ్రహ్మ కడలి ప్రొడక్షన్ డిజైనర్‌గా వ్యవహరిస్తుం డగా, చోటా కె. ప్రసాద్ ఎడిటింగ్. వినూత్నమైన టైటిల్, ఆకట్టుకునే ఫస్ట్ లుక్ పోస్టర్, ఆసక్తికంమైన ఫాంటసీకామెడీ కథాంశంతో 'రంభ ఊర్వశి మేనక' ఇప్పటికే మంచి బజ్‌ను సొంతం చేసుకుంది. ఈ చిత్రం సెప్టెంబర్ 4న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా థియేటర్లలో విడుదల కానుంది.

# 'నాగబంధం' ప్రాణం పెట్టి పని చేశా : విరాట్ కర్ణ



**నాగబంధం జర్నీ ఎలా ప్రారంభమైంది?**

అభిషేక్ నామా ఈ కథను సిద్ధం చేసుకుని, ఆ పాత్రకు తగ్గ నటుడి కోసం వెతుకుతు న్నారు. ఆ పాత్రకు కావాల్సిన అన్ని లక్ష ణాలు ఉన్న కొత్త వ్యక్తి అయితే బాగుంటుం దని అనుకు న్నారు. ఆ సమయంలో నన్ను పిలిపించి మాట్లాడారు. నాకు కథ చాలా నచ్చింది. చాలా ఎగ్జైట్ అయ్యాను.

**ఈ సినిమా మొదలుపెట్టినప్పుడే రూ.100 కోట్ల బడ్జెట్ అనుకున్నారా?**

లేదు. సినిమా డెవలప్ చెందుతున్న కొద్దీ కంటెంట్ డిమాండ్ ప్రకారం బడ్జెట్ సైజ్ పెరుగుతూ వచ్చింది.

**మీ పాత్ర కోసం ఎలా సిద్ధమయ్యారు?**

ఈ కథ విన్నప్పుడే నా పాత్ర ఎలా ఉండాలో ఒక స్పష్టమైన అవగాహన వచ్చింది. ఈ కథ నా కోసమే రాసినట్టుగా అనిపించింది.

**శివరూపంలో కనిపించాలంటే చాలా ఎనర్జీ ఉండాలి కదా. ఎంత ఛాలెంజింగ్‌గా తీసుకున్నారు?**

సినిమా కథ విన్నప్పుడే రుద్ర పాత్ర ఎలా ఉండాలో పూర్తిగా అర్థమైంది. పాత్ర కోసం దాదాపు 20 కిలోల బరువు పెరిగాను. తర్వాత నాగసాధువుగా కనిపించడానికి మరో ఐదు కిలోలు తగ్గాను.

**ఇంత భారీ సినిమా చేస్తున్నప్పుడు ఒత్తిడి ఉండేదా?**

మొదట్లో కొంచెం భయపడ్డాను. ప్రతిరోజూ షూటింగ్‌లో 300 మంది జూనియర్ ఆర్టిస్టులు, భారీ సెట్లు ఉండేవి. నమోరే పాట కోసం దాదాపు 5,000 మంది పాల్గొన్నారు. అయితే ఆ ఒత్తిడిని మొత్తం మా దర్శకుడు అభిషేక్ నామాతీసుకున్నారు.

**సినిమాల్లోకి రావడానికి మీకు ఇన్‌స్పిరేషన్ ఎవరు?**

నాకు మెగాస్టార్ చిరంజీవి ఇన్‌స్పిరేషన్. చిన్నప్పటి నుంచి ఆయన సినిమాలు చూస్తూ పెరిగాను. ఆయన పాటలకు డాన్స్ చేసేవాడిని. అలా సినిమాలపై ఆసక్తి పెరిగింది.

**ఈ సినిమా నటుడిగా మీకు ఎలాంటి అనుభూతి?**

ఈ సినిమా నాలో చాలా ఆత్మవిశ్వాసాన్ని పెంచింది. ఒక నటుడిగా చాలా విషయాలు నేర్చుకున్నాను. అభిషేక్ నామా నన్ను ఒక ముత్యంలా తీర్చిదిద్దారని భావిస్తున్నాను.

# ఎన్టీఆర్, త్రివిక్రమ్ కలయికలో భారీ చిత్రం

విజయాలు సాధించే చిత్రాలు ఎన్నో వస్తుం టాయి. కానీ, చరిత్ర సృష్టించి, చిరస్థాయిగా నిలిచిపోయే చిత్రాలు అరుదు గా వస్తుంటాయి. అలాంటి అరుదైన అద్భుతానికి శ్రీకారం చుట్టారు మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్. ఎన్నో ఏళ్లుగా సినీ అభిమానులు వేయి కళ్ళతో ఎదురుచూస్తున్న క్షణం ఎట్టకేలకు వచ్చింది. భారతీయ సినీ పరిశ్రమలో అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాల్లో ఒకటైన ఎన్టీఆర్, త్రివిక్రమ్ శ్రీనివాస్ కలయికలో రాబో తున్న మరో భారీ చిత్రానికి సంబం ధించిన అధికారిక ప్రకటన వెలువడింది గతంలో వీరిద్దరి కలయికలో వచ్చిన 'అరవింద సమేత వీర రాఘవ' చిత్రం ఘన విజయం సాధించడమే కాకుండా, విమర్శకుల ప్రశంసలు అందు కుంది.



ఇప్పుడు మరోసారి ఈ నటుడుదర్శకుడు ద్వయం, భారతీయ చలనచిత్ర రంగంలో సరికొత్త రికార్డులను సృష్టిం చేందుకు, ఒక అసాధా రణమైన సినిమా ప్రయాణాన్ని ప్రారంభిం చడానికి సిద్ధమవు తోంది. ఈ ప్రతిష్టాత్మక చిత్రం కోసం అత్యున్నత స్థాయి సాంకేతిక బృందం పని చేస్తోంది. సంగీత సంచలనం అనిరుధ్ రవిచందర్ సంగీతం అందించ నున్నారు. ఈ ప్రపంచ స్థాయి భారీ చిత్రాన్ని నిర్మించడానికి అగ్ర నిర్మాణ సంస్థలు చేతులు కలిపాయి. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై ఎస్.రాధాకృష్ణ(చినబాబు), ఎన్టీఆర్ ఆర్ట్స్ పతాకంపై నందమూరి కళ్యాణ్ రామ్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు. తెలుగు సినీ పరిశ్రమలో అత్యంత విజయవంతమైన నటుడు-దర్శకుడు కలయికల్లో ఒకటైన ఎన్టీఆర్- త్రివిక్రమ్ జోడీ, రెండు అగ్ర నిర్మాణ సంస్థలతో కలిసి మరోసారి ప్రేక్షకుల ముందుకు వస్తుండటంతో ఈ చిత్రం భారతీయ సినీ పరిశ్రమలోనే అత్యంత భారీ స్థాయి దృశ్యకావ్యాల్లో ఒకటిగా నిలవనుంది.



# 'ఇరుముడి' 'ఇరుముడి కట్టు' రిలీజ్

మాస్ మహారాజా రవితేజ మోస్ట్ అవైటెడ్ ఎమోషనల్ ఫ్యామిలీ డ్రామా 'ఇరుముడి'. శివ నిర్వాణ దర్శకత్వంలో, మైత్రీ మూవీ మేకర్స్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ చిత్రం మ్యూజికల్ ప్రమోషన్స్‌కు తొలి పాట ఇరుముడి కట్టుతో అద్భుతంగా శ్రీకారం చుట్టింది. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ గ్లింప్స్‌కు లభించిన అద్భుత స్పందన, 'ఇరుముడి కట్టు' ఒక ఆధ్యాత్మిక భావోద్వేగాలతో కూడిన భక్తి పాట. జి.వి. ప్రకాశ్ కుమార్ స్వరపరిచిన ఈ పాటలో అయ్యప్ప స్వామి భక్తి, నియమ నిష్ఠలు, మండల దీక్ష పవిత్రతను అద్భుతంగా ఆవిష్కరించారు. ఈ పాటకు దర్శకుడు శివ నిర్వాణ, కళ్యాణ్ చక్రవర్తితో కలిసి సాహిత్యం అందించారు. అయ్యప్ప మాల ధరించి మండల దీక్ష చేపట్టిన ఓ భక్తుడు ఇరుముడి కట్టుకుని శబరిమల యాత్ర చేసే పవిత్ర ప్రయాణాన్ని ఈ సాహిత్యం ఎంతో హృద్యంగా కనిపించింది. ఈ పాటలో రవితేజ అయ్యప్ప స్వామి మాల ధరించిన భక్తుడి పాత్రలో ఒదిగిపోయారు. ఆయన లుక్, భక్తి భావం, హావభావాలు, స్క్రీన్ ప్రెజెన్స్ ఈ పాటకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ పాటలో రవితేజ భార్య, కుమార్తె పాత్రల్లో నటిస్తున్న ప్రియా భవానీ శంకర్, బేబీ నక్షత్ర కనిపించే భావోద్వేగ సన్నివేశాలు కథకు మరింత ఎమోషన్ ని జోడించాయి. ఈ చిత్రంలో సాయికుమార్, అజయ్ ఘోష్, రమేష్ ఇందిర, స్వాసిక కీలక పాత్రల్లో నటిస్తున్నారు.నవీన్ ఎర్నేని, వై. రవిశంకర్ మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై భారీ స్థాయిలో నిర్మిస్తున్న ఈ చిత్రానికి విష్ణు శర్మ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. సాహి సురేష్ ప్రొడక్షన్ డిజైనర్‌గా, ప్రవీణ్ పూడి ఎడిటర్‌గా పని చేస్తున్నారు. జి.వి. ప్రకాశ్ కుమార్ సంగీతం ఈ చిత్రానికి ప్రధాన ఆకర్షణగా నిలవనుంది.

# 'రణబాలి' డైరెక్టర్ రాహుల్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన విజయ్ దేవరకొండ



విజయ్ దేవరకొండ, రశ్మిక మందన్న జంటగా నటిస్తున్న భారీ పాన్ ఇండియా మూవీ "రణబాలి". ఈ సినిమాకు రాహుల్ సంకృత్యన్ దర్శకత్వం వహిస్తున్నారు. టీ సిరీస్ సమర్పణలో మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ పై "రణబాలి" సినిమాను ప్రొడ్యూసర్స్ నవీన్ యెర్నేని, వై రవిశంకర్ హ్యూజ్ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. 19వ సెంచరీ నేపథ్యంతో 1854 నుంచి 1878 మధ్య బ్రిటీష్ పాలనా కాలంలో జరిగిన యదార్థ చారిత్రక సంఘటనల ఆధారంగా "రణబాలి" సినిమా రూపొందుతోంది. ఈ సినిమా సెప్టెంబర్ 11న వరల్డ్ వైడ్ గ్రాండ్ రిలీజ్‌కు రాబోతోంది.ఈ రోజు డైరెక్టర్ రాహుల్ సంకృత్యన్ పుట్టినరోజు సందర్భంగా ఆయనకు హీరో విజయ్ దేవరకొండ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు విజయ్ సోషల్ మీడియా పోస్ట్ ద్వారా స్పందిస్తూ మనం టాక్సీవాలా సినిమా చేసి తొమ్మిదేళ్ల వుతోంది. ఈ తొమ్మిదేళ్లలో మనం లైఫ్ లో ఎంతో మారిపోయాం. అర్థవంతమైన కథలు రాయాలనే తపన, వాటిని అందంగా తెరకెక్కించాలనే ఇష్టం నీలో ఏమాత్రం తగ్గలేదు. మనం కలిసి చేసింది రెండు చిత్రాలే అయినా ఎన్నో పోరాటాలు చేశాం. మొదటి చిత్రానికి ప్రేక్షకుల ప్రేమ, ఆదరణ అందుకున్నాం. రణబాలి తో మనం మరో విజయం సాధించాలి. నువ్వు చేసే పనుల్లో అంతా మంచే జరగాలి. రణబాలిగా నటించే అవకాశం దక్కినందుకు సంతోషిస్తున్నా. మన సినిమాను ప్రేక్షకులు ఎప్పుడెప్పుడు చూస్తారా అని వేచి చూస్తున్నా. అని అన్నారు.

# తిరుపతి డివిజన్

# సీఎం జిల్లాలో మూడు రోజుల పర్యటన

## అన్ని శాఖలు సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్

## ట్రాఫిక్ నియంత్రణ పై ప్రత్యేక దృష్టి పెట్టాలి ఎస్పీ సుబ్బరాయుడు




తిరుపతి కలెక్టరేట్, జూన్ 30 ప్రభాతవార్త :
రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు జూలై 1 నుంచి 3వ తేదీ వరకు తిరుపతి జిల్లా పర్యటనతో పాటు పలువురు వీవీఐపీల పర్యటనలు ఉండనున్న నేపథ్యంలో అన్ని శాఖలు పూర్తి సమన్వయంతో లోటు పాట్లకు తావు లేకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటనలో భాగంగా జిల్లా కలెక్టరేట్‌లోనీ వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు ఎస్పీ సుబ్బరాయుడు, జాయింట్ కలెక్టర్ ఆర్ గోవిందరావు, నగరపాలకు సంస్థ ఇంచార్జ్ కమిషనర్ శారదా దేవి, డిఆర్ఓ నరసింహులు, అడిషనల్ ఎస్పీలతో కలిసి ముందస్తు ఏర్పాట్ల పై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జూలై 1 నుంచి 3వ తేదీ వరకు రాష్ట్ర ముఖ్యమంత్రితో పాటు పలువురు వీవీఐపి లు జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో అన్ని శాఖలు పూర్తి సమన్వయంతో పనిచేసి ఎలాంటి లోపాలకు తావులేకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలని తెలిపారు. ముఖ్యమంత్రి జిల్లాలో రెండు రోజుల పాటు బస చేయనున్నందున భద్రత, ప్రోటోకాల్, వసతి, విద్యుత్, పారిశుద్ధం, వైద్య సేవలు, తాగునీరు, అగ్నిమాపక, ఆహార భద్రత తదితర అంశాల్లో అన్ని శాఖలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. హీరో మోటోకార్ప్- శ్రీ సిటీ, రైల్వే కోడూరు, తాజ్ హోటల్, కలెక్టరేట్ తదితర ప్రధాన కార్యక్రమ ప్రాంతాల్లో విధులు కేటాయించిన సిబ్బంది ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని, ముఖ్యమంత్రి పర్యటనతో పాటు జిల్లాకు విచ్చేస్తున్న ఇతర వీవీఐపీల కార్యక్రమాలకు కూడా సమాన ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. వీవీఐపీ పర్యటనల సందర్భంగా ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్ ను సమర్థవంతంగా నిర్వహించాలని, అవసరానికి మించి వాహనాలను నిలిపివేయకుండా రాకపోకలు నిరంతరాయంగా కొనసాగేలా చర్యలు తీసుకోవాలని ట్రాఫిక్ పోలీసులకు సూచించారు. వివిఐపి లు జిల్లా పర్యటనకు విచ్చేయునప్పుడు పాటించవలసిన స్టాండర్డ్ ఆపరేషన్ ప్రొసీజర్ ని యధావిధిగా పాటించాలన్నారు. ప్రతి శాఖకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి ముఖ్యమంత్రి పర్యటనలను విజయవంతం చేయాలన్నారు.జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఎయిర్‌పోర్టు నుంచి కార్యక్రమ వేదికలు, బస చేయు ప్రాంతాల వరకు సమగ్ర భద్రతా ఏర్పాట్లు చేపడుతున్నట్లు తెలిపారు. ట్రాఫిక్ నిర్వహణ, యాక్సెస్ కంట్రోల్, కాన్వాయ్ నిర్వహణ, నైట్ హాల్ట్ భద్రత, బాంబ్ డిటెక్షన్ తనిఖీలు, ఫైర్ సేఫ్టీ, విద్యుత్ స్టాండ్ బై, వాహనాల సమీకరణ, తదితర అంశాల్లో నిర్ణీత ప్రోటోకాల్ మేరకు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను సూచించారు.ఈ సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, పోలీసు అధికారులు, ప్రోటోకాల్, ఆర్ అండ్ బీ, విద్యుత్, వైద్య, అగ్నిమాపక, రవాణా, ఆహార భద్రత, అధికారులు పాల్గొన్నారు.

## ఎస్వీయూ అభివృద్ధిలో ఉద్యోగుల పాత్ర చిరస్మరణీయం

### వీసీ ప్రొ. తాతా నర్సింగరావు



తిరుపతి విద్య జూన్ 30 ప్రభాత వార్త
శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో మంగళవారం నాడు పదవీ విరమణ పొందిన ఉద్యోగులను విశ్వవిద్యాలయ అధికారులు సెనేట్ హాల్‌లో ఘనంగా సన్మానించారు. వర్సిటీ అభివృద్ధికి, పరిపాలనకు, విద్యా సేవలకు తమ వంతు విశేష కృషి చేసిన ఉద్యోగులను శాలువాలతో సత్కరించి, జ్ఞాపికలు అందజేసి వారి సేవలను కొనియాడారు.మంగళవారం పదవీ విరమణ పొందిన వారిలో ఫార్మసిస్ట్ గ్రేడ్ ॥ భాగ్యలక్ష్మి ్మ, ఫోర్‌మెన్ నూర్ సాహెబ్, పంపు డ్రైవర గ్రేడ్। పురుషోత్తం రెడ్డి, ఆఫీస్ సబార్డినేట్ నాగరత్నమ్మ, స్వీపర్ కమ్ స్కావెంజర్స్ అదెమ్మ, వసంత ఉన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ తాతా నర్సింగరావు మాట్లాడుతూ, ఉద్యోగులు తమ సుదీర్ఘ సేవా కాలంలో విశ్వవిద్యాలయ అభివృద్ధికి అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. పదవీ విరమణ అనేది ఉద్యోగ జీవితానికి ముగింపు మాత్రమేనని, సమాజ సేవకు కొత్త ఆరంభమని పేర్కొంటూ, వారంతా కుటుంబ సభ్యులతో సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షి ంచారు.అనంతరం వర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ భూపతి నాయుడు మాట్లాడుతూ, సంస్థ అభివృద్ధిలో ప్రతి ఉద్యోగి పాత్ర ఎంతో విలువైనదని పేర్కొన్నారు. ఉద్యోగులు తమ విధులను అంకితభావంతో నిర్వర్తించి విశ్వవిద్యాలయ ప్రతిష్ఠను పెంపొందించారని కొనియాడుతూ, వారి భవిష్యత్ జీవితం సుఖసంతోషాలతో కొనసాగాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో జాయింట్ రిజిస్ట్రార్ చంద్రయ్య, ఎస్వీయూ నాన్‌టీచింగ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ అధ్యక్షులు గుర్రంకొండ శ్రీధర్, ప్రధాన కార్యదర్శి నెల్లూరు సుబ్రహ్మణ్యం, విశ్వవిద్యాలయ అధికారులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, సిబ్బంది , మీడియా కోఆర్డినేటర్ మనోజ్ కుమార్ సింగ్ తదితరులు పాల్గొని పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఇంటింటికీ పల్స్ పోలియో కార్యక్రమం




పెనగలూరు, జూన్ 30 ప్రభాతవార్త
రైల్వేకోడూరు నియోజకవర్గం పెనగలూరుమండలంలో ఇంటింటికీ పల్స్ పోలియో కార్యక్రమాన్ని డాక్టర్ మహమ్మద్ తౌషిప్ నిర్వహించారు. మంగళవారం కొండూరు, వెలగచర్ల గ్రామాలలో ఇంటింటికీ పల్స్ పోలియో కార్యక్రమం లో పిలల్లకు పోలియో చుక్కల మందు వేశారు. పోలియో చుక్కల మందు ఆవశ్యకత గురించి పిల్లల తల్లులకు వివరించి చెప్పారు. ఈ కార్యక్రమంలో పిహెచ్ సి సిబ్బంది పాల్గొన్నారు.

## సేంద్రీయ ఎరువులతోనే

# అధిక ఆదాయం

చిట్వేలి, జూన్ 30,ప్రభాతవార్త:
రసాయనక ఎరువుల వాడకాన్ని తగ్గించి సేంద్రీయ వ్యవసాయాన్ని ఆచరించినప్పుడే వ్యవసాయ ఖర్చు మిగులుతో పాటు ఆదాయం ఆరోగ్యాన్ని పొందవచ్చుని ఉద్యాన విభాగ శాస్త్రవేత్త డాక్టర్ ఎస్ మానస అన్నారు. మంగళవారం కృషి విజ్ఞాన కేంద్రం కడప జిల్లా ఊటుకూరు మరియు ఆత్మ సౌజన్యం తో స్థానిక మండల పరిధిలోని సి.ఏం. రాచపల్లి గ్రామంలో "కేత్ బచావో అభియాన్" కార్యక్రమం నిర్వహించారు. శాస్త్రవేత్త డాక్టర్ మానస మాట్లాడుతూ విచక్షణ రహితంగా ఎరువులను ఉపయోగించడం వల్ల భూసారం క్షీణించి భూ సమతుల్యత దెబ్బతిని పంట ఉత్పాదకత తగ్గిపోయిందని అన్నారు. వ్యవసాయం మరింత భారం కాకముందే ప్రతి రైతు తక్కువ ఖర్చుతో భూమిని సారవంతం చేసే జీవన ఎరువుల ప్రాముఖ్యతను తెలుసుకోవాలన్నారు. అలాగే అరటి, మామిడి, బొప్పాయి పంటల్లో సమగ్ర యాజమాన్యం గురించి అవగాహన కల్పించారు. రైల్వే కోడూరు డివిజన్ ఏ.డి.ఏ జీవన ఎరువులు ఆవశ్యకత ప్రాధాన్యతను తెలియపరిచారు.జీవన ఎరువులను విత్తనశుద్ధి ద్వారా లేదా సేంద్రియ ఎరువులతో కలుపుకొని లేదా మొక్కలపై పిచికారి ద్వారా లేదా డ్రిప్ ద్వారా కుడా వాడవచ్చు అని, అలాగే వివిధ పంటలలో వాడవలసిన జీవన ఎరువుల గురించి వాటి మోతాదు గురించి, వాడవలసిన విధానం గురించి మరియు జీవన ఎరువుల ఉపయోగం వల్ల ప్రయోజనాలు, వాడే విధానంలో తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి తెలియజేశారు. మండల వ్యవసాయ అధికారి సుధాకర్ మరియు ఉద్యాన శాఖ అధికారి లోకేష్ లు మాట్లాడుతూ ప్రస్తుతం ప్రభుత్వం ద్వారా అమలు చేస్తున్న వివిధ ప్రభుత్వ పథకాల గురించి మరియు ఏపీ ఏఐఎంఎస్ యాప్ గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా రైతులందరికీ కేవికే వారు జీవన ఎరువులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆత్మ బి.టి.ఏం బాల సుబ్రమణ్యం,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రవి కుమార్ రాజు,ధర్మయ్య, నీటి సంఘం అధ్యక్షులు,రైతు సేవా కేంద్ర సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## పానుగంటి చైతన్యపై అక్రమ కేసులు వెంటనే ఎత్తివేయాలి



### ఎస్వీయూ వైఎస్సార్‌వీపీ డిమాండ్

తిరుపతి విద్య జూన్ 30 ప్రభాత వార్త
వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర విద్యార్థి విభాగం అధ్యక్షుడు పానుగంటి చైతన్యపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని వైయస్సార్ విద్యార్థి విభాగం ఎస్వీ యూనివర్సిటీ అధ్యక్షుడు మన్నం ప్రేమ్ కుమార్ డిమాండ్ చేశారు. చైతన్య అక్రమ అరెస్టును నిరసిస్తూ మంగళవారం నాడు వర్సిటీ పరిపాలన భవనం ఎదురుగా ఉన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద వైయస్సార్ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మన్నం ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ,కూటమి ప్రభుత్వం నమోదు చేసిన అక్రమ కేసులు పూర్తిగా రాజకీయ కక్షసాధింపులో భాగమేనని తీవ్రంగా ఖండించారు.అమరావతి రైతులను పరామర్శించి వారి సమస్యలను తెలుసుకోవడం ప్రతి రాజకీయ నాయకుడి ప్రజాస్వామ్య హక్కు అని ఆయన స్పష్టం చేశారు.అలాంటి పరిస్థితుల్లో పానుగంటి చైతన్యను ఏ1 నిందితుడిగా చూపిస్తూ, రౌడీషీటర్‌గా ముద్ర వేయడానికి కూటమి ప్రభుత్వం ప్రయత్నించడం అత్యంత దుర్మార్గమైన చర్య అని మండిపడ్డారు. ప్రజా సమస్యలపై ప్రశ్నించే నాయకులను అక్రమ కేసులతో వేధించడం ప్రజాస్వామ్య విలువలను కాలరాయడమేనని, రాజకీయ ప్రత్యర్థులను అణచివేయడానికి అధికారాన్ని దుర్వినియోగం చేయడం సరికాదని హితవు పలికారు. పానుగంటి చైతన్యపై నమోదు చేసిన తప్పుడు కేసులను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని,

## దాతల సహకారం అభినందనీయం



పెనగలూరు, జూన్ 30 ప్రభాతవార్త
రైల్వేకోడూరు నియోజకవర్గం పెనగలూరుమండలం లో దాతల సహకారం అభినందనీయమని పెనగలూరు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కోటపాటి యానాదయ్య తెలిపారు. మంగళవారం పాఠశాలలోని విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం ఎస్ ఎస్ ఎస్ వీ ఫౌండేషన్, పాఠశాల పూర్వ విద్యార్థులు కలిసి పిల్లలకు స్టీల్ ప్లేట్లు, స్టీల్ వాటర్ గ్లాసులు, పెన్నులు, పెన్సిళ్లు, రబ్బర్లు, షార్పనర్లు (మెండర్లు) అందజేసారు. విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ కనబరిచి, వారికి అవసరమైన వస్తువులను సమకూర్చిన దాతలకు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోటపాటి యానాదయ్య హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ళీళీళీజు ఫౌండేషన్ సభ్యులు, పాఠశాల పూర్వ విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## సీఎం సభ విజయవంతం పై సమీక్ష.



చిట్వేలి,జూన్ 30, ప్రభాతవార్త:
విబిజి రామ్ జి ప్రారంభ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ముఖ్య అతిథులుగా రైల్వే కోడూరు వేదికగా జూలై 2న నిర్వహించనున్న భారీ సభను విజయవంతం చేయడానికి కావలసిన ఏర్పాట్ల గురించి మండల బాధ్యుడు కాకర్ల నాగార్జున ఆధ్వర్యంలో మండల టిడిపి నాయకులు మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు.కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ అబ్జర్వర్ రవి కుమార్ పాల్గొని కూటమి నాయకులతో సమీక్ష నిర్వహించారు జన సమీకరణ కోసం బస్సుల ఏర్పాటు, రూట్ మ్యాప్ రూపకల్పన, కార్యకర్తల సమన్వయం తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. కార్యక్రమం విజయవంతానికి కూటమి నాయకులు సమన్వయంతో పని చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.కార్యక్రమంలో టిడిపి నాయకులు గుత్తి నరసింహ, బొంతల శివ నాగేశ్వర, మాజీ ఎంపీటీసీ శివ ప్రసాద్ రాజు, గొబ్బిళ్ళ చెంగల్ రాయుడు, రాజా, వెంకటేష్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం మహాసభను విజయవంతం చేయాలి..

### ముక్కా సాయి వికాస్ రెడ్డి...



ఓబులవారిపల్లి 30 జూన్ ప్రభాతవార్త
జూలై 2 రెండవ తేదీన ఓబులవారిపల్లి మండలం మొక్క వారి పల్లి లో జరుగు రాంజీ గ్రామీణ పథకానికి ప్రారంభోత్సవానికి విచ్చేయుచున్న ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు మరియు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కేంద్ర మంత్రులు రానున్న శుభ సందర్భంగా రైల్వే కోడూరు కార్యకర్తలు మరియు కోటమి నాయకులు అధిక సంఖ్యలో హాజరై సీఎం మహాసభను విజయవంతం చేయాలని యువ నాయకులు ముక్కాసాయి వికాస్ రెడ్డి తెలిపారు.

## సిఎం పర్యటనను జయప్రదం చేయాలి



గుడుపల్లె, జూన్ 30 ప్రభాతవార్త
జూలై 4న సిఎం చంద్రబాబునాయుడు గుడుపల్లె మండల పర్యటనను జయప్రదం చేయాలని టిడిపి మండల అధ్యక్షుడు సుబ్బు, ఎఎంసి ఛైర్మన్ జిఎం రాజు, కార్పోరేషన్ డైరెక్టర్ బాబునాయుడు, క్లస్టర్ ఇన్‌చార్జ్ బేటప్పనాయుడు కోరారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో సిఎం పర్యటన ఏర్పాట్లపై వారు చర్చించారు. మండలంలోని పొగురుపల్లి పారిశ్రామికవాడకు సిఎం చంద్రబాబు విచ్చేసి పలు పరి శ్రమలు ప్రారంభించడంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేస్తారన్నారు. ప్రజలు, పార్టీ నేతలు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక నేతలు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సభను విజయవంతం చేయాలని పిలుపు..

### బీసీ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మెన్ నాగేశ్వర నాయుడు

పెనగలూరు(జూన్ 30) ప్రభాతవార్త



తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం పెనమలూరు మండలం ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల విబిజీ రామ్ జీ సభను విజయవంతం చేయాలని బీసీ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మెన్, ముఖ్యమంత్రి సభ అబ్జర్వర్ నాగేశ్వర నాయుడు తెలిపారు. మంగళవారం పెనగలూరు మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ మండల అధ్యక్షుడు ఎంజర్ల నారాయణ రెడ్డి అధ్యక్షతన కార్యకర్తలు, నాయకులతో సమావేశం నిర్వహించారు. పలువురు కార్యకర్తలు ఆయన ముందు రెండేళ్ల పాలనలో మాకు ఎటువంటి పనులు జరగలేదని అసహనం వ్యక్తం చేశారు. కలిసికట్టుగా ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి సభ లో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ షామీర్ బాషా, నాగేశ్వర నాయుడు, ఎర్రతోటి సురేష్,గంగాధర్, తోట పిచ్చయ్య, మొలకల మల్లయ్య, సాతుపల్లి నరసింహులు, పాలూరి సుధాకర్ నాయుడు, మాజీ సర్పంచి చంద్ర, కాకర్లవారిపల్లి నాయకులు పాల్గొన్నారు.

# మంత్రి గారూ! మీరేమో అనుమతించారు!!

## జేయన్‌టియు ముందుకు వెళ్ళటం లేదే? ఈ ఏడాది అయినా ఇంజనీరింగ్ తరగతులు ఇక్కడ నిర్వహిస్తారా? లేదా?

శ్రీకాళహస్తి జూన్ 30 ప్రభాతవార్త
రాష్ట్ర ఉన్నత విద్యాశాఖామాత్యులు శ్రీకాళహస్తి లోని దేవాదాయశాఖ పర్యవేక్షణలోని స్కిట్ ఇంజనీరింగ్ కళాశాలను పునరుజ్జీవింపజేయుటకు సహకరించారు. కానీ ఏడాదిగా జేయన్‌టియు(అనంతపురం) ముందడుగు వేయటం లేదు. దాంతో గత ఏడాది కౌన్సెలింగ్ ద్వారా చేరిన 38 మంది విద్యార్థులు కలికిరికి చేరాల్సి వచ్చింది. ఈ ఏడాది ఎంసెట్ ర్యాంకులు కూడా సిద్ధమయ్యాయి. ఈ నెల 2న విడుదల చేయనున్నారు. ఇక కౌన్సెలింగ్ వెబ్ ఆప్షన్స్‌కు సిద్ధం చేస్తున్నారు. కానీ శ్రీకాళహస్తిలోని అనంతజెయనన్‌టియు స్కిట్ భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది.ఏడాదిగా ఇంకా స్థలం లీజు అగ్రిమెంట్ స్థాయిలోనే నిలిచింది. యువనాయకుడు నారాలోకేష్ రెండేళ్ళ క్రితం నిర్వహించిన యువగళం పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన హామీలు ఇంకాపూర్తి స్థాయిలో అమలు జరగలేదు.

యువగళం పాదయాత్ర హామీలు ఇంకా నెరవేరలేదు:

రాష్ట్ర విద్యాశాఖా మంత్రి నారాలోకేష్ రెండేళ్ళ క్రితం నిర్వహించిన యువగళం పాదయాత్ర సందర్భంగా శ్రీకాళహస్తి నియోజవకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీల్లో విద్యాపరమైనవి కొన్ని అమలు చేసారు. అయితే అవి కూడా పూర్తిసాయిలో అమలు జరగలేదు. ఇంటర్ ఫలితాలతో పాటు ఎంసెట్ ఫలితాలు కూడా విడుదలయ్యాయి. ఇకకౌన్సెలింగ్‌కు విద్యార్థులు వెళ్ళనున్నారు.అయితే శ్రీకాళహస్తిలోని స్కిట్ మనుగడకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా ఆర్థిక సహాయం అందించుటకు ఏడాది క్రితం భరోసా ఇచ్చినా అనంతపురం జేయన్‌టియు నత్తనడకను మానలేదు.స్థానిక శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి ఎంతో కష్టపడి సాధించినా ప్రయోజనం లేకుంది. ఈ ఏడాది కూడా శ్రీకాళహస్తిలో కళాశాల నిర్వహణ ప్రశ్నార్థకంగానే మారింది. గత ఏడాది చేరిన 38 మంది విద్యార్థులు కలికిరిలో చదవాల్సి వచ్చింది.

అనుమతుల్లో జాప్యం:

రాజకీయ నాయకులు వేదికల మీద ప్రకటించినంత వేగంగా ప్రభుత్వంలో ఫైళ్ళు కదలటం లేదనే అసంతృప్తి జనాల్లో చోటు చేసుకుంది. శ్రీకాళహస్తిలోని స్కిట్ ఇంజనీరింగ్ కళాశాలకు పునరుజ్జీవనం కోసం రాష్ట్ర విద్యాశాఖ ఆర్థిక సహాయం చేయటానికి కూడా అనుమతించింది. అయితే అనంతజేయన్‌టియు అధికారులు నత్తనడకను వదలటం లేదు.అయితే ఈ ఇంజనీరింగ్ కళాశాలను అనంతజేయన్‌టియుకు అనుబంధం చేసారు. ఏడాదిగా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు మారింది.సర్కారు సొమ్ములిస్తామన్నా ఇంజనీరింగ్ కళాశాలకు సోకులు అద్దటానికి అనంతజేయన్‌టియు నత్త నడక సాగిస్తుందంటే వ్యవస్థలను ఎలా అర్థం చేసుకోవాలని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇక్కడి కళాశాలకు కోట్లు రూపాయల విలువ చేసే 50 ఎకరాల స్థలం ఉంది.అయితే మొదట స్థలం అంతా లీజుకు తీసుకున్నట్లు అగ్రిమెంట్ చేయాలని కోరారు. అది సాధ్యం కాదని ఇందులో కొంత ఇతర




సంస్థలకు అప్పగించినట్లు చెప్పటంతో ఇచ్చేంత 'రిజిస్ట్రేషన్' చేయాలని తరువాతే ఇక్కడ తాము ఏం చేయాలన్నది నిర్ణయిస్తామన్న జేయన్‌టియు నిర్ణయంతో లీజు అగ్రిమెంట్ చేయాలంటే స్టాంప్ డ్యూటి రూ.3కోట్లు కావాలని ఈ ఖర్చులను ఎవరు భరించాలన్నది ప్రశ్నార్థకంగా మారింది. దాంతో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు మారింది.ఈ అంశానికి సంబంధించి ప్రభుత్వానికి వివరణ కోరుతూ కరస్పాండెంట్ జరుగుతూనే ఉంది. మరి ప్రభుత్వం ఎప్పుడు అనుమతిస్తుంది? కౌన్సెలింగ్‌లో ఈ సారి విద్యార్థులు చేరాలా? వద్దా? అనేది ప్రశ్నార్థకంగా మారింది. ఈ సమస్య తీరితే తరువాత ఇక్కడ గతం నుంచి ఉన్న సిబ్బంది సమస్యపై స్పందిస్తారు. సుమారు ఒకటిన్నర సంవత్సరంగా అనంత జేయన్‌టియు పరిశీలనలకే పరిమితమయ్యారు. దాంతో ఈ ఏడాది కౌన్సెలింగ్‌లో విద్యార్థులు సందిగ్దంలో ఉన్నారు.ప్రభుత్వం పుష్కలంగా నిధులు మంజూరు చేసినపుడు ఎందుకు అనుమతిలివ్వటంలో జాప్యం అనేది చర్చనీయాంశంగా మారింది. నేడు విద్యాశాఖ మంత్రి శ్రీకాళహస్తి నియోజకవర్గ కార్యకర్తలతో మమేకమౌతున్నారు.

ఉర్దు పాఠశాల ఏమైంది మంత్రిగారూ!

యువ నాయకుడు నారాలోకేష్ యువగళం పాద యాత్ర సందర్భంగా శ్రీకాళహస్తిలోని పానగల్‌లో విడిది చేసినపుడు వివిధ వర్గాల వారితో చర్చించారు.ఈ సందర్భంగా మైనారిటి ముస్లిం లతో చర్చించినపుడు హాఫీజే ఖుర్ ఆన్ మహమ్మద్ అలి ఇక్కడ ఉర్దు పాఠశాలలకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. అందుకు స్పందించిన నారాలోకేష్ ఏర్పాటుకు భరోసా ఇచ్చారు.కానీ ఇప్పటి వరకు (౦రెండేళ్ళు గడిచినా) అతీగతి లేదు. నాయకులు వేదికల మీద ఇచ్చిన హామీల అమలు గాలి వాటంలా మారాయనే అసంతృప్తి చోటు చేసుకుంది.నేడు యువ నాయకుని కార్యకర్తల సమావేశానికి స్థానిక నాయకుడు సుదీర్‌రెడ్డి విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. యువగళంలో భాగంగా కార్యకర్తల సమావేశాల్లో ఇచ్చిన హామీలనునారాలోకేష్ ఒక సారి గుర్తుచేసుకుంటే బాగుంటుంది.

1CTR 3:1CTR 3.qxd 6/30/2026 11:03 PM Page 1



# తిరుపతి డివిజన్

## గ్రాస్ రూట్ స్థాయి నుంచి పార్టీ బలోపేతమే పవన్ కళ్యాణ్ లక్ష్యం

### ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు



తిరుపతి విద్య జూన్ 30 ప్రభాత వార్త

తిరుపతి పార్లమెంట్ జిల్లా జనసేన పార్టీ నిర్మాణ సారథుల సమాచార సేకరణ కమిటీకి ఆశావహుల నుంచి దరఖాస్తులు వెల్లువెత్తాయి. మంగళవారం ఉదయం స్థానిక ముక్కు అండ్ ముక్కు ఫంక్షన్ హాల్‌లో సమాచార సేకరణ కమిటీ పరిశీలకురాలు, ఎమ్మెల్యే లోకం నాగ మాధవి ఆధ్వర్యంలో ఈ దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం జరిగింది. ఇందులో ఎమ్మెల్యే లోకం నాగ మాధవితో కలిసి తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన అధ్యక్షుడు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్‌లు పాల్గొని నాయకులు, కార్యకర్తల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ,మెంబర్ టు లీడర్ షిప్ కార్యక్రమంలో భాగంగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ నేరుగా కార్యకర్తలకు, సమర్థులైన నాయకులకు పదవులు ఇచ్చేందుకే ఈ సమాచార సేకరణ కమిటీలను ఏర్పాటు చేశారని తెలిపారు.బాధ్యతాయుతమైన కొత్త నాయకత్వాన్ని అందించేందుకు, పార్టీని గ్రాస్ రూట్ స్థాయి నుంచి బలోపేతం చేయడంపై పవన్ కళ్యాణ్ పూర్తి దృష్టి సారించారని ఆయన చెప్పారు.అనంతరం డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ మాట్లాడుతూ, కులమత బేధాలు లేకుండా అత్యంత పారదర్శకంగా పదవులు అందేలా పవన్ కళ్యాణ్ ఈ కమిటీలను నియమించారని పేర్కొన్నారు. పరిశీలకురాలు, ఎమ్మెల్యే లోకం నాగ మాధవి మాట్లాడుతూ, పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు తిరుపతి జిల్లాకు సంబంధించి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని, మంగళవారం కేవలం తిరుపతి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి మాత్రమే దరఖాస్తులు స్వీకరించినట్లు స్పష్టం చేశారు. మిగిలిన నియోజకవర్గాల సమాచార సేకరణ బుధ, గురు, శుక్రవారాల్లో తిరుపతి ఎన్జీఓ కాలనీలోని ఎస్బీఐ బ్యాంకు పై అంతస్తులో జరుగుతుందని, ఆయా నియోజకవర్గాల నాయకులు, కార్యకర్తలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## ప్రభుత్వ భూములను పేదలకు పెంచాలి : సీపీఎం



కేవీబీ పురం, జూన్ 30 ప్రభాతవార్త:
కేవీబీ పురం మండలంలోని రాగిగుంట గ్రామంలో ఉన్న ప్రభుత్వ భూములను పేదలందరికి పంచాలని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి దాసరి జనార్ధన్, కేవీబీ పురం ప్రాంతీయ కార్యదర్శి నాగలాపురం నాగరాజు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సోమవారం రాగిగుంట గ్రామంలోని పేదలతో కలసి కేవీబీ పురం తహసీల్దార్ స్పందనకి వినతిపత్రం అంద జేశారు. వారు మాట్లాడుతూ రాగిగుంట గ్రామంలోని సర్వేనెం.358లో సుమారు 290 ఎకరాల ప్రభుత్వ భూమిని పేదలకు అందరికి పంచాలని తహసీల్దార్‌కు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ భూమి పడావుగా ఉండడం వల్ల భూ స్వాములు కన్ను ఈ భూమి మీద పడి జేసీబీ యంత్రాలతో స్వాధీనం చేసుకుంటున్నారని తెలిపారు. రెవెన్యూ అధికారులు స్పందించి పేదలందరికి ప్రతి కుటుంబానికి చెందే విధంగా భూ పంపిణీ చేపట్టాలని కోరారు. తహసీల్దార్ సానుకూలంగా స్పందించి పేదలకు పంపిణీ చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో రాగిగుంట దళితులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ప్రవేశాలతో ఇంజినీరింగ్ కాలేజీలు బిజీ

### కళాశాల ఆవరణలో సిసి కెమెరాలు తప్పనిసరి : సిఐ



చంద్రగిరి, జూన్ 30 ప్రభాతవార్త:
విద్యార్థుల చేరికలతో విద్యాసంస్థలు బిజీగా వుంటున్న వేళ చంద్రగిరి సబ్ డివిజన్ పరిధిలోని విద్యా సంస్థల యాజమాన్యాలు తమ ప్రాంగణాలలో సిసి కెమెరాలు అమర్చుకోవాలని చంద్రగిరి సిఐ సురేష్‌కుమార్ సూచించారు. ఈ మేరకు ఆయన ప్రైవేటు స్కూల్స్, కళాశాలల యాజమాన్యాలకు పలు సూచనలు చేశారు. పోలీసు నిఘా వర్గాల సమాచారం మేరకు మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్‌కు చెందిన కూరవ గ్యాంగ్, ధాన్ గ్యాంగ్, చెడ్డీ గ్యాంగ్‌లు రాష్ట్రంలోకి చొరబడినట్లు తెలిపారు. ఈ గ్యాంగ్‌లు 2025లో అనంతపురం, కడప, 2026లో దువ్వాడ, రాజమండ్రి, ఏలూరు, తిరుపతి (నారాయణవనం) జిల్లాల్లోని ఇంజినీరింగ్ కళాశాలల్లోకి రాత్రి వేళ గ్యాంగ్ చొరబడి నగదు దాచివుంచిన లాకర్లను పగులగొట్టి దోచుకుపోయినట్లు సమాచారం వుందన్నారు. 2026-27 విద్యా సంవత్సరానికి అడ్మిషన్లు జరుగుతున్న వేళ కళాశాలలను లక్ష్యంగా చేసుకుని చోరీలకు పాల్పడుతున్నట్లు తెలిపారు. కళాశాలల ప్రిన్సిపాల్స్, కరస్పాండెంట్‌లు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్లు, భద్రతా సిబ్బందితో సమావేశమైన పోలీసుల సూచనలు పాటించాలని అన్నారు. కళాశాల కార్యాలయ లాకర్లలో రాత్రి వేళ నగదు నిల్వ చేయవద్దన్నారు. రోజూవారీ ఫీజుల కలెక్షన్స్‌ను అదే రోజున బ్యాంకుల్లో డిపాజిట్ చేసుకోవాలన్నారు. 24 గంటలు పనిచేసే విధంగా సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలనీ, కనీసం నెల రోజుల ఫుటేజీని భద్రపరుచుకోవాలన్నారు. రైల్వేట్రాక్స్, రైల్వే స్టేషన్స్, ఒంటరి ప్రదేశాలకు చేరువలో గల కళాశాల వెనుక భాగంలో ఫ్లడ్ లైడ్ వేయాలనీ, అధనంగా సిసి కెమెరాలు అమర్చుకోవాలని సూచించారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో భద్రతా సిబ్బంది ద్వారా తరచూ గస్తీ నిర్వహించి, కళాశాల పరిసరాలలో ఎవరైనా అపరిచిత వ్యక్తులను గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.

## వృద్ధురాలిని కుటుంబ సభ్యులకు అప్పగించిన పోలీసులు

### చంద్రగిరి పోలీసులకు ఎస్పీ ప్రత్యేక అభినందనలు



చంద్రగిరి, జూన్ 30 ప్రభాతవార్త:
కుటుంబ సభ్యుల నుండి తప్పిపోయిన వృద్ధురాలిని మంగళవారం చంద్రగిరి పోలీసులు కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ సందర్భంగా సిఐ సురేష్‌కుమార్ మాట్లాడుతూ తెలంగాణా, సిద్దిపేట జిల్లా, దుబ్బాక మండలం, హసనిరా పూర్‌కు చెందిన పంజా లక్ష్మవ్వ (68) ఈ నెల 28న కుటుంబ సభ్యులతో కలసి తిరుమల శ్రీవారి దర్శనార్థం తిరుపతి అలిపిరి వద్దకు చేరుకున్నారు. ఇక్కడ కుటుంబ సభ్యుల నుండి తప్పిపోయిన ఆమె అలిపిరి నుండి బస్సులో చంద్రగిరి చేరుకున్నది. స్థానికులు అందించిన సమాచారంతో అప్రమత్తమైన హెడ్‌కానిస్టేల్ మణి టవర్‌క్లాక్ వద్దకు చేరుకుని వృద్ధురాలిని స్టేషన్‌కు తీసుకువచ్చారు. కుటుంబ సభ్యుల మొబైల్ నంబర్ తీసుకుని వారికి సమాచారం ఇచ్చారు. రాత్రికి లక్ష్మవ్వకు చంద్రగిరి ప్రభుత్వ బాలికల వసతి గృహం వసతి కల్పించారు. ఉదయం కుటుంబ సభ్యులు రావడంతో ఆమెను వారికి అప్పగించారు. ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబుల్‌ను సిఐ అభినందించారు. కాగా అక్ష్మవ్వను కుటుంబ సభ్యులకు అప్పగించిన విషయం తెలుసుకున్న జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు చంద్రగిరి పోలీసుల పనితీరును అభినందించి, ప్రతి సందర్భంలోనూ బాధిత ప్రజలకు ఇదేరీతిన అండగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్ రవిప్రకాష్ రెడ్డి, ఏఎస్ఐ నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

## కోదండ రాముల వారి చెంత "టిటిడి శ్రీ మహాలక్ష్మి పూజ"

### హాజరయ్యే ప్రతి మహిళకు పూజా సామగ్రి ఉచితం :ఎంఎల్ఏ నాని



చంద్రగిరి, జూన్ 30 ప్రభాతవార్త:
తిరుమల తిరుపతి దేవస్థానం అనుబంధ శ్రీకోదండ రామాలయం ఆవరణలో జూలై 10న టిటిడి నిర్వహించతలపెట్టిన శ్రీ మహాలక్ష్మి పూజ ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఎంఎల్ఏ పులివర్తి నాని కోరారు. స్థానిక మార్కెట్ యార్డులో మంగళవారం ఆయన టిడిపి నాయకులు, ప్రజా ప్రతినిధులు, అధికారులతో సమావేశమై శ్రీ మహాలక్ష్మి పూజకు చేపట్ట వలసిన ఏర్పాట్లపై చర్చించారు. కనీసం 2 వేల మంది మహిలతో ఈ పూజను అంగరంగ వైభవంగా నిర్వహించతలపెట్టారు. ఈ పూజకు హాజరయ్యే భక్తులకు వేసవి తాపం నుండి రక్షణకు చలువ పందిళ్ళు, మంచినీరు, మరుగుదొడ్లు, పార్కింగ్ సౌకర్యం, నిరంతర విద్యుత్, భద్రతా ఏర్పాట్లు వంటి అంశాలపై దిశా నిర్ధేశం చేశారు. ఈ పూజకు హాజరయ్యే మహిళలకు టిటిడి వారిచే ప్రమిదలు, నూనె, రవిక, పసుపు కుంకుమ వంటి పూజా సామగ్రిని ఉచితంగా అందించనున్నట్లు తెలిపారు.

## విద్యార్థుల ప్రగతిని పెంపొందించాలి.!

### జిల్లా ఎస్ఎస్ఏ మానిటరింగ్ ఆఫీసర్ చంద్రశేఖర్ నాయుడు

రామచంద్రాపురం, జూన్ 30 ప్రభాతవార్త:



విద్యార్థుల ప్రగతిని పెంపొందించాలని జిల్లా ఎస్ఎస్ఏ మానిటరింగ్ ఆఫీసర్ చంద్రశేఖర్ నాయుడు అన్నారు. మంగళవారం గంగిరెడ్డి పల్లిలోని పిఎం శ్రీ బేసిక్ ప్రైమరీ పాఠశాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని మౌళిక సదుపాయాలపై ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నా రు. విద్యార్థుల పలు విషయాలపై ప్రశ్నించి వారి ప్రగతిని పరీక్షించారు. అనంతరం ఆయన విద్యార్థులలో ఉచ్చారణ దోషాలను సరిదిద్దాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాల ఆవరణను ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలన్నారు. స్మార్ట్ టివి, ట్యాబ్‌లను ఉపయోగించి మెరుగైన బోధన చేయాలన్నారు. భారత్ స్కౌట్ అండ్ గైడ్స్ కార్యక్రమంపై విద్యార్థులను ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ మనోహర్, ఎంఈఓలు మార్కొండయ్య నాయుడు, జయవేలు, ఉపాధ్యాయులు అరుణ, మారయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రైతులు భూసార పరీక్షలు తప్పనిసరి చేయించుకోవాలి.!

రామచంద్రాపురం, జూన్ 30 ప్రభాతవార్త:
రైతులు భూసార పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలని ఏఓ మమత అన్నారు. మంగళవారం మండలంలో కేక్ బచావో కార్యక్రమాన్ని వ్యవసాయ కళాశాల అధ్యాపకులు, సిబ్బందితో కలసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు నేల ఆరోగ్యం, పరిరక్షణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. అధిక మోతాదులో రసాయనిక ఎరువులు వినియోగించడం వలన కలిగే దుష్పరిణామాలను వివరించారు. సమగ్ర ఎరువుల యాజమాన్యం పద్దతులను వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల అధ్యాపకులు డాక్టర్ పి.గణేష్‌కుమార్, డాక్టర్ సంతోష్‌కుమార్ నాయక్, విద్యార్థులు పాల్గొన్నారు.

## పసల రామ్మూర్తి ను సన్మానిస్తున్న డాక్టర్ ఆర్. వి కుమార్

తిరుపతి కలెక్టరేట్, జూన్ 30 ప్రభాతవార్త :



శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్కిమ్స్) అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని యోగ టిటిడి ఆరోగ్య నంద కార్యక్రమంలో భాగంగా శ్రీ పద్మావతి ఆడిటోరియం నందు వైరాలజీ ల్యాబ్ ఇన్చార్జ్ పసల రామ్మూర్తి ను సిమ్స్ డైరెక్టర్ డాక్టర్ ఆర్ వి కుమార్ ఘనంగా సన్మానించారు. డాక్టర్ ఆర్ వి కుమా ర్ మాట్లాడుతూ ప్రస్తుత ఉరుకులు పరుగుల జీవితంలో ప్రతి ఒక్కరూ శారీరిక, మానసిక, ఆరోగ్యానికి ప్రతి ఒక్కరూ ప్రాధాన్యత ఇవ్వాలని పిలుపునిచ్చారు. పసల రామ్మూర్తి మాట్లాడుతూ యోగా డే పురస్కరించుకొని ఈ అవార్డు ప్రధానం చేసిన పెద్దలు డాక్టర్ వి ఆర్ కుమార్ కి అందరికీ ఆరోగ్యాంజలి పసల రామ్మూర్తి యోగ విశిష్టత వివరిస్తూ స్ఫూర్తిదాయకమైన సూక్తులను పంచుకున్నారు. ఆరోగ్యమే మహాభాగ్యం" ఆ భాగ్యాలు ఇచ్చే యోగాను దైనందిన జీవితంలో ఒక భాగంగా మార్చుకుందాం. అని శరీరాని దృఢంగా మనసును ప్రశాంతంగా ఆత్మను పవిత్రంగా పంచె ఏకైక శక్తి యోగ ఒకటేనని యోగా అనేది ఒక రోజు చేసే సాధన కాదని అది ఒక సంపూర్ణ జీవన విధానం అని ఒత్తిడి లేని నిరంతర ఆరోగ్యకరమైన, నిర్మాణానికి ప్రతి ఒక్కరూ ప్రతిరోజు యోగాన్ని సాధనం చేయాలని పసల రామ్మూర్తి ఆకాంక్షి ంచారు. వైద్య విద్యార్థులు అధ్యాపకులు మెడికల్ డాక్టర్స్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి ఆటో నడిపిన వ్యక్తికి వినూత్న శిక్ష

### శిక్షను హర్షిస్తున్న ప్రజలు.....



రేణిగుంట జూన్ 30 ప్రభాతవార్త
మద్యం సేవించి ఆటో నడిపిన చంద్రశేఖర్ అనే యువకుడికి న్యాయమూర్తి పదివేల రూపాయల జరిమానా తో పాటు రెండు రోజుల సమాజ సేవ చేసే వినూత్నమైన తీర్పును మంగళవారం ఇచ్చారు. మద్యం సేవించి ఆటో నడుపుతున్న యువకుడు రేణిగుంట పోలీసులు నిర్వహించిన వాహనాల తనిఖీల్లో పట్టుబడ్డారు. అర్బన్ సీఐ జయచంద్ర యువకుడ్ని అరెస్ట్ చేసి కోర్టుకు హాజరు పరిచారు. న్యాయమూర్తి కేసును సమగ్రంగా విచా రించి నిందితునికి పదివేల రూపాయల జరిమానాలతో పాటు రెండు రోజులు సమాజ సేవ చేసే విధంగా శిక్షను విధించారు. రెండు రోజులు రేణిగుంట అర్బన్ పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాలను శుభ్రం చేయాల్సి ఉంటుందని సీఐ ప్రభాతవార్త ప్రతినిధికి తెలిపారు. పట్టుబడిన యువకుడు వైయస్సార్ కడప జిల్లా వల్లూరు మండలం పైడి కాలువకు చెందిన చంద్రశేఖర్ (38) అని పోలీసులు తెలిపారు..

## ప్రొఫెసర్ శరణ్యకుమార్‌కు ఘన వీడ్కోలు



తిరుపతి విద్య జూన్ 30 ప్రభాత వార్త
జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం లోని చరిత్ర (హిస్టరీ) విభాగ ఆచార్యులు ప్రొ. ఎస్.ఆర్. శరణ్యకుమార్ మంగళ వారం పదవీ విరమణ చేశారు. గత మూడు దశాబ్దాలుగా ఆయన భారతీయ చరిత్రను విద్యార్థులకు బోధిస్తూ, వంద లాది మంది అభ్యున్నతికి విశేష సేవలు అందించారు. ఈ సందర్భంగా వర్సిటీ యంత్రాంగం ఆయన సేవలను స్మరిస్తూ అభినందనలు తెలియజేసింది. కొంత కాలంగా ప్రొఫెసర్ శరణ్యకుమార్ అనారోగ్యంతో ఉన్నప్పటికీ, కర్తవ్య నిర్వహణలో ఆయన చూపిన నిబద్ధత అందరికీ ఆదర్శప్రాయమని వక్తలు కొనియాడారు. ఈ వీడ్కోలు సమావేశంలో విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ కె. వెంకట నారాయణరావు, అకడమిక్ డీన్ ప్రొ. రజనీకాంతశుక్లలు ప్రొఫెసర్‌ను దుశ్శాలువాతో, శ్రీవారి చిత్రపటం, పుష్పగుచ్ఛంతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయనకు అందవలసిన పదవీ విరమణ ప్రయోజనాల (రిటైర్మెంట్ బెనిఫిట్స్) పత్రాలను ఆయన సతీమణి, కుమార్తెకు అందజేశారు. ప్రొఫెసర్ శరణ్యకుమార్ శేష జీవితం ఆనందంగా, ఆరోగ్యంగా సాగాలని విశ్వవిద్యాలయ అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది ఆకాంక్షి స్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి తెలుగు విభాగ ఆచార్యులు ప్రొ. డి. నల్లన్న సభా సంచాలకులుగా వ్యవహరించారు.

## పరిశోధకులకు మార్గదర్శి డా.ఆర్.శ్రీనివాసులు పదవీ విరమణ



తిరుపతి విద్య జూన్ 30 ప్రభాత వార్త
జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం సెంట్రల్ లైబ్రరీలో ప్రొఫెషనల్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న డా. ఆర్. శ్రీనివాసులు మంగళవారం నాడు పదవీ విరమణ చేశారు. గత 30 సంవత్సరాలకు పైగా ఆయన గ్రంథాలయంలో సేవలందిస్తూ, విద్యార్థుల అధ్యయనాలకు, పరిశోధనలకు అవసరమైన పుస్తకాల సమాచారాన్ని సమకూరుస్తూ వారి అభ్యున్నతికి ఎంతో కృషి చేశారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ యంత్రాంగం ఆయన అందించిన సేవలను స్మరిస్తూ అభినందనలు తెలియజేసింది. ఈ వీడ్కోలు సమావేశంలో విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ కె. వెంకట నారాయణరావు, అకడమిక్ డీన్ ప్రొ.రజనీకాంతశుక్లలు డా.శ్రీనివాసులు దంపతులను దుశ్శాలువాతో, స్వామివారి చిత్రపటం, పుష్పగుచ్ఛంతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయనకు అందవలసిన పదవీ విరమణ ప్రయోజనాల (రిటైర్మెంట్ బెనిఫిట్స్) పత్రాలను విశ్వవిద్యాలయం ద్వారా అందజేశారు. వారి శేష జీవితం ఆనందంగా, ఆరోగ్యంగా సాగాలని విశ్వవిద్యాలయ అధ్యాపక, అధ్యాపకేతర బృందం శుభాకాంక్షలు తెలిపింది. ఈ కార్యక్రమానికి తెలుగు విభాగ ఆచార్యులు ప్రొ. డి. నల్లన్న సభా సంచాలకులుగా వ్యవహరించి, చక్కగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ సెంట్రల్ లైబ్రరీ లైబ్రేరియన్ డా. ఎన్. వసంత్, డా. గిరినాయుడు, లైబ్రరీ ఉద్యోగ బృందం మరియు సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## గజేంద్ర సామాజిక సేవ చిరస్మరణీయం : ఎమ్మెల్యే

కేవీబీ పురం, జూన్ 30 ప్రభాతవార్త:



మండలంలోని బ్రాహ్మణపల్లి పంచాయతీలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా పని చేస్తున్న వి.గజేంద్ర పదవీ విరమణ కార్యక్రమం మంగళవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని కేవీబీ పురం ఎమ్మార్సీ కార్యాలయ ఆవరణలో పదవీ విరమణ సన్మాన సభ ఎంఈవోలు ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలం పాల్గొని, ఆయనకు శాలువ కప్పి ఘనంగా సత్కరించారు. ఉపాధ్యాయుడిగా పనిచేసి ఎన్నో సేవలు అందించారని పేర్కొన్నారు. ఆయన సేవలను పలువురు కొనియాడారు. గజేంద్రను ఘనంగా శాలువలతో సన్మానించారు. మండల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం గజేంద్ర, కుటుంబ సభ్యులను పూలమాలతో, శాలువలతో సన్మానించారు. కార్యక్రమంలో శ్రీకాళహస్తీశ్వర స్వామివారి దేవస్థానం మాజీ చైర్మన్, అంజూరు తారక శ్రీనివాసులు, మండల ఎంఈవోలు లక్ష్మీపతి, రవికుమార్, కలత్తూరు రిటైర్డ్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కోళ్ళ విజయకుమార్, మునివేలు, పిచ్చాటూరు, నాగలాపురం, సత్యవేడు పరిసర మండలాల ఎంఈవోలు యుగంధర్‌రాజు, ఓబయ్య, ఉపాధ్యాయ సంఘాలు, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు మునస్వామి యాదవ్, మాజీ మండల అధ్యక్షుడు రామానుంజన్ నాయుడు, పార్టీ జిల్లా రైతు సంఘం నాయకుడు గోపినాథ్‌రెడ్డి, మనీ, బాలాజీ, అవసరం సురేష్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ తెరణి ధనంజయులరెడ్డి, డాక్టర్ పెనుబాల చంద్రశేఖర్, మోహన్‌నాయుడు, బీజేపీ, జనసేన పార్టీల మండల నాయకులు, పలువురు పాస్టర్లు, ఉపాధ్యాయులు వై.ధర్మరాజురెడ్డి, సూపర్ ధర్మరాజులరెడ్డి, కేజీబీవీఎస్ లీడ్ స్కూలు హెడ్ కోనేటి సురేష్, వెంకట కృష్ణయ్య, హేమాద్రి, ఎమ్మార్సీ బృందం పాల్గొన్నారు.

## బాధితులను పరామర్శించిన సత్యవేడు ఎమ్మెల్యే

సత్యవేడు, జూన్ 30 ప్రభాతవార్త:



సత్యవేడు పట్టణంలో దళితవాసులకి ప్రమాదవశాత్తు వ్యాన్ బోల్తా పడి మృతి చెంది, గాయాలు పాలైన వారి కుటుంబాన్ని ఎమ్మెల్యే ఆదిమూలం పరామర్శించారు. పాండియన్ మరణించిన వార్త తెలిసిన వెంటనే ఎమ్మెల్యే హుటాముటిన సత్యవేడు హరి జనవాడ గ్రామానికి చేరుకుని వారి కుటుంబాన్ని పరా మర్శించి ఆర్థిక సాయం అందించారు. పాండియన్ భార్య వనితకి కూడా గాయాలయ్యాయి. ఎమ్మెల్యే చూసి చలించి పోయారు. వెండా మరణించిన వార్త తెలిసిన వెంటనే ఎమ్మెల్యే హుటాహుటిన ఆ గ్రామానికి చేరుకుని వారి కుటుంబాన్ని పరామర్శించారు. వెండా భర్త మురళికి కూడా గాయాలయ్యాయి. పై కార్యక్రమంలో బి.రాజా అడ్వకేట్, సత్యవేడు అరుణ్, గ్రామ పెద్దలు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## హరిబాబు సేవలు అభినందనీయం



వడమాలపేట, జూన్ 30 ప్రభాతవార్త:
హరిబాబు సేవలు అభినందనీయమని నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ తెలిపారు. వడమాలపేట ఎంపీడీవో కార్యాలయంలో పరిపాలనాధికారిగా పని చేస్తూ మంగళవారం పదవీ విరమణ చేసిన హరిబాబుకు వీడ్కోలు సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే హరిబాబు సేవలను కొనియాడారు. జూనియర్లు హరిబాబును ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఎంపీడీవో శేషగిరిరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పలువురు హరిబాబు సేవలను కొనియాడారు. అనంతరం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో తహసీల్దార్ జరీనా, జడ్పీటీసీ మురళీధర్‌రెడ్డి, చినబాబు, దాముయాదవ్, అన్ని శాఖల అధికారులు, అన్ని పార్టీల నాయకులు హాజరయ్యారు.

## చెరకు రైతుల బకాయిలు వెంటనే చెల్లించాలి - సీపీఎం

సత్యవేడు, జూన్ 30 ప్రభాతవార్త:
ఎన్నికలకు ముందు అప్పటి ప్రతిపక్ష నేత ఇప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పుత్తూరులో ఎన్నికల సందర్భంగా జిల్లాలో చెరకు రైతులు బకాయిలు మొత్తం చెల్లిస్తామని హామీ ఇచ్చి ఓట్లు వేసుకున్నారని, ఇచ్చిన హామీ మేరకు తక్షణమే రైతుల బకాయిలు చెల్లించాలని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి దాసరి జనార్ధన్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ నేడు ముఖ్యమంత్రి జిల్లాకు వస్తున్న సందర్భంగా రైతులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని విజ్ఞప్తి చేశారు. నేతమ్ షుగర్స్ ఫ్యాక్టరీ యాజమాన్యం రైతులకు 37 కోట్ల రూపాయలు బకాయిలు చెల్లించకుండా ఏడు సంవత్సరాలుగా ఇబ్బందులు పెడుతున్నారని గుర్తు చేశారు. అలాగే మయూర యాజమాన్యంకూడా 20 కోట్లు రూపాయలు రైతులకు గత ఏడు సంవత్సరాలకుపైగా చెల్లించకుండా తీవ్ర ఇబ్బందులు పెట్టడమే కాకుండా అప్పుల ఊబిలోకి నెట్టేశారని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే చెరకు రైతుల బకాయిలు చెల్లిస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి నేడు ఆ హామీని విస్మరించారని మండి పడ్డారు. అలాగే సత్యవేడు నియోజకవర్గంలో నెలకొన్న విషయంలో ఏ నాయకులు, ఏ అధికారి కూడా పట్టించుకోనివరిస్థితి నెలకొంది. తడ-శ్రీకాళహస్తి ప్రధాన రహదారి తీవ్రగుంతలమయం కావడంతో ప్రతిరోజు ఏదో ఒక ప్రమాదం జరుగుతున్న పరిస్థితి అయినా అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని ఆయన మండిపడ్డారు. నేడు శ్రీసిటీ హీరో పరిశ్రమకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు వస్తున్న తరుణంలో రోడ్ల దుస్థితి గురించి కాస్తయినా ఆలోచించాలని రోడ్లను తాత్కాలికంగా కాదు శాశ్వతంగా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.

## విజయపురంలో ఎన్ఐఆర్ ప్రక్రియపై పరిశీలన

విజయపురం, జూన్ 30 ప్రభాతవార్త:



మాజీమంత్రి రోజా ఆదేశాల మేరకు మంగళవారం మండల పరిధిలోని విజయపురం గ్రామం, విజయపురం హరి జనవాడ పోలింగ్‌బూత్‌లలో వైసీపీ రాష్ట్ర లీగల్‌సెల్ టీంసభ్యుడు ప్రముఖ న్యాయ వాది రవీంద్ర, ఎన్ఐఆర్ పరిశీలకులు, మాజీ జడ్పీటీసీ జయప్రకాష్, నియోజ కవర్గబూత్ కమిటీ అధ్యక్షుడు సురేష్‌రాజు, వైసీపీ మండల కన్వీనర్ శివరాజు తదితరులు క్షేత్ర స్థాయిలో పర్యటించి ఎన్ఐఆర్ ప్రక్రియను సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా బూత్‌లెవెల్ ఏజెంట్లు(బీఎల్ఏలు)తో సమావేశమై, ఓటర్ల జాబితాలో అనర్హుల పేర్లను ఏ విధంగా గుర్తించాలి, ఎలిమినేషన్‌ఫారమ్‌లను సరైన ఆధారాలతో ఎలా పూరించాలి, అనంతరం వాటికి సంబంధిత బీఎల్‌వోలకు ఎలా అందజేయాలనే అంశాలపై స్పష్టమైన అవగాహన కల్పించారు. అలాగే ఎన్ఐఆర్ ప్రక్రియలో ప్రతి దరఖాస్తు నిబంధనలకు అనుగుణంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని, అర్హులైన ప్రతి ఓటరుకి న్యాయం జరిగే విధంగా పార్టీ శ్రేణులు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. కార్యక్రమంలో మండల పార్టీ బూత్ కమిటీ అధ్యక్షుడు ప్రసన్న, బీఎల్ఏలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తేజస్విని కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సాయం



సత్యవేడు, జూన్ 30 ప్రభాతవార్త:
సత్యవేడు నియోజకవర్గం శ్రీసిటీపరిధిలోని మదనపాళెం గ్రామానికి చెందిన ఆర్.తేజస్విని పదో తరగతి ఫలితాల్లో 573 మార్కులు సాధించి ఇడుపులపాయలో ట్రిపుల్ ఐటీ సీటు సాధించింది. సర్టిఫికెట్లు వెరిఫికేషన్‌కోసం కుటుంబ సభ్యులతో వెళుతున్న సమయంలో ప్రమాదవశాత్తు బస్సు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన విద్యార్థిని తేజస్విని ఇంటికి వెళ్లి సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలం పరామర్శించి ఆ కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని ఆ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసి తేజస్విని త్వరగా కోలుకోవాలని తెలిపారు.

# ప్రకృతి వ్యవసాయంపై...రైతులు దృష్టి సారించాలి



వెంకటగిరి, జూన్ 30 ప్రభాతవార్త: ప్రకృతి వ్యవసాయంపై రైతులు దృష్టి సహకరించాలని కృషి విజ్ఞాన కేంద్రం అధిపతి డా.బి.ప్రతాప్ తెలిపారు. స్థానిక కృషి విజ్ఞాన కేంద్రంలో రైతులకు ప్రకృతి వ్యవసాయం తదితర అంశాలపై అవగాహన కార్యక్రమంలో నిర్వహించారు. బిజెపి కిసాన్ మోర్చా మరియు కృషి విజ్ఞాన కేంద్రం సంయుక్తంగా సమతుల్య ఎరువుల యాజమాన్యం, ప్రకృతి వ్యవసాయ పద్ధతులు మీద కార్యశిబిరం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఇష్టానుసారంగా రసాయన ఎరువులు వాడుతున్నారని తెలిపారు. ప్రకృతి వ్యవసాయాన్ని అవలంబిస్తే మంచి దిగుబడులు వస్తాయని ఆరోగ్యానికి కూడా మంచిదని సూచించారు.జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు నాగరాజు మాట్లాడుతూ రైతులు అందరూ ప్రకృతి వ్యవసాయ పద్ధతులు అవాలంభించాలని తద్వారా వారి ఆరోగ్యం కాపాడుకోవాలి అని, రైతులు దిగుబడి కంటే ఆరోగ్యం ముఖ్యంగా పరిగణలోకి తీసుకొని ఎరువుల వాడకం తగ్గించాలి అని తెలియచేసారు. కిసాన్ మోర్చా ప్రధాన అధికారి సుధాకర్ రాజు మాట్లాడుతూ రైతులు పచ్చి రొట్ట ఎరువులు వినియోగించుకోని రసాయన ఎరువుల వినియోగం తగ్గించుకోవాలి అని తద్వారా ఆరోగ్యం అందరికి అందించాలని తెలియచేసారు. వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు అనసూయ మాట్లాడుతూ రైతులు భుసారా పరీక్ష ఆదారిత ఎరువుల యాజమాన్యం చెప్పటాలని, రైతులకు యూరియా అందుబాటులో ఉందని యాప్ ద్వారా రైతులు తీసుకోవచ్చు అని తెలియచేసారు. సీనియర్ శాస్రవేత్త ప్రతాప్ మాట్లాడుతూ రైతులు జీవన ఎరువులు వినియోగిం చాలని, నేల సంరక్షణ చేపట్టాలని తెలియచేసారు. శాస్రవేత్త రాజీవన మాట్లాడుతూ రైతులు భుసారా పరీక్ష మేరకే ఎరువులు వినియోగించాలని, పచ్చి రొట్ట ఎరువులు, పిఎమ్‌డియస్ విత్తనాలు వినియోగించాలని తద్వారా నేల లో సేంద్రియ కర్భణం పెంపొందించి రసాయన ఎరువుల వినియోగం తగ్గించాలి అని తెలియ చేసారు. ఈ కార్యక్రమంలో రైతులు సేంద్రియ వ్యవసాయంలో వారి అనుభవాలు తెలియచేసారు. ఉత్తమ రైతులను సన్మానిచడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రైతులుకు మొక్కలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో శాస్రవేత్తలు ఐ.రాజీవన, బి.విజయ శ్రీ, నాగార్జున రెడ్డి పాల్గొనడం జరిగింది.

# కార్యకర్తలే పార్టీకి మూల స్తంభాలు : ఎమ్మెల్యే బొజ్జల



రేణిగుంట, జూన్ 30 ప్రభాతవార్త: మండలం ఎల్లమండ్యం పంచాయతీ కొత్తపాలెం వద్ద టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి ,ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో నిర్వహించే విస్తృతస్థాయి సమావేశానికి ఏర్పాట్లు యుద్ధ ప్రాతిపదికన పూర్తవుతున్నాయి. ఇప్పటికే వేదిక ,సభా ప్రాంగణం పసుపు రంగులతో సరికొత్తగా మెరిసిపోతుంది. పార్లమెంటు, జిల్లా, అసెంబ్లీ నియోజకవర్గం స్థాయి టిడిపి నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరులు, అభిమానులు సభా ప్రాంగణం వద్ద తిరుగుతూ సందడి వాతావరణాన్ని సృష్టిస్తున్నారు. గత వైసిపి పాలనలో టిడిపి నేతలు కార్యకర్తలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని పార్టీ కోసం అన్ని కష్టాలకు ఓర్చుకుని బాధలు సహించి కేసులు పెట్టించుకున్న కార్యకర్తల కు నారా లోకేష్ చేతుల మీదుగా ఉత్తమ కార్యకర్తల అవార్డులు బహుకరిస్తున్నారు. ఇందులో పెద్ద చిన్న నాయకులు, కార్యకర్తలు అనే తేడా లేకుండా పార్టీలో ఉన్న ప్రతి ఒక్కరు కార్యకర్తలేనన్న ఉద్దేశంతో అవార్డుల ప్రధానోత్సవం జరుగుతున్నట్లు టిడిపి నేతలు వ్యాఖ్యానించారు. తెలుగుదేశం పార్టీలో పెద్ద నాయకులు చిన్ననాయకులు అనే భేదాభిప్రాయాలు లేకుండా అందరూ సమానమన్న ఉద్దేశంతో ఈ అవార్డులు ఇస్తున్నట్లు నాయకులు చెబుతున్నారు. పార్టీ కోసం నిత్యం శ్రమ పడే వారంతా నాయకులేనని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ కార్యకర్తలే పార్టీకి మూల స్తంభాలన్నారు. పార్టీ భవిష్యత్తు కార్యకర్తలపై ఆధారపడి ఉందన్నారు. పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పటికీ పార్టీని వెడనాడకుండా ఎన్నో బాధలు అనుభవించారని అలాంటి వారికి తగిన న్యాయం చేయాల్సిన ఆవశ్యకత పార్టీ అధినాయకత్వంపై ఉందన్నారు. తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ లోకేష్ కార్యకర్తల పక్షపాతి అన్నారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న సమావేశం భవిష్యత్తులో కార్యకర్తలకు జోష్ పెంచుతుందని తెలిపారు. కార్యక్రమంలో తిరుపతి పార్లమెంట్ కోఆర్డినేటర్ దామచర్ల సత్య, తిరుపతి పార్లమెంటు అధ్యక్షురాలు పనబాక లక్ష్మి, శాప్ చైర్మన్ రవి నాయుడు, మీడియా అధికార ప్రతినిధి శ్రీధర వర్మ,మార్కెటింగ్ చైర్మన్ చెంచయ్య నాయుడు, శ్రీకాళహస్తి సీనియర్ టిడిపి నాయకులు మునిరాజా నాయుడు, కాసారం రమేష్, తిరుపతి పార్లమెంటరీ టిడిపి ఉపాధ్యక్షుడు చెర్లోపల్లి సుబ్రహ్మణ్య రెడ్డి, రేణిగుంట మండల టిడిపి అధ్యక్షుడు ముని చంద్రారెడ్డి, రేణిగుంట పట్టణ టిడిపి అధ్యక్షుడు మహబూబ్ బాషా, సింగిల్ విండో చైర్మన్ భాస్కర్ రెడ్డి, రేణిగుంట మండల టిడిపి సీనియర్ నాయకులు దేవళ్ళ రమణ, కన్నన్ రెడ్డి, ముచ్చెలి భాస్కర్ రెడ్డి, మునిస్వామి నాయుడు, మహిళా నాయకురాలు లూవీనా మేరీ, ఏర్పేడు టిడిపి సీనియర్ నాయకులు ధనుంజయులు నాయుడు, అడిషనల్ ఎస్పీ శ్రీలత, రూరల్ సీఐ మంజునాథరెడ్డి, ఏర్పేడు సీఐ శ్రీకాంత్, గాజులమండ్యం ఎస్సై హరీష తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో టిడిపి నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. అనంతరం సుధీర్‌రెడ్డి రాజకీయ నేతలు, రాజకీయ ప్రతినిధులు, కార్యకర్తలకు సమావేశ నిర్వహణపై దశ దిశ నిర్ధారించారు. నారా లోకేష్ ఏం మార్గంలో వస్తారు, ఎటు నుండి వెళ్తారు తెలిపారు. ఆయన సభకు ఎలాంటి అవంతరాలు జరక్కుండా జాగ్రత్తలు తీసుకోవలసిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ముఖ్యంగా కార్యకర్తల సమావేశ ప్రాంగణంలోకి విలేకరులు రాకుండా జాగ్రత్త పడాలని అధికారులను ఆదేశించారు.

## బియ్యం అక్రమ రవాణాపై...అర్బన్ పోలీసుల పంజా



రేణిగుంట, జూన్ 30 ప్రభాతవార్త: రేణిగుంట అర్బన్ పోలీసులు ఆకస్మికంగా దాడులు నిర్వహించి మంగళవారం రేణిగుంట మండలం చెంగారెడ్డి పల్లె వద్ద మినీ లారీని అత్యంత చాకచక్యంగా పట్టుకున్నారు. లారీలో ఉన్న 79 బస్తాల్లో ఉన్న (3792 కేజీల) బియ్యం పట్టుకున్నారు. ఆ తరువాత దగ్గర్లో ఉన్న గోడౌన్లో స్టాక్ ఉంచిన 149 బస్తాలు (7,328 కేజీల) బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. అర్బన్ పోలీసులకు వచ్చిన రహస్య సమాచారం మేరకు అర్బన్ సీఐ జయచంద్ర ఆదేశాల మేరకు అర్బన్ ఎస్సై శ్రీనివాసులు తమ సిబ్బందితో చెంగారెడ్డి పల్లె వద్ద ఒక మినీ లారీని ఆపారు. డ్రైవర్ వేగంగా లారీని ఆపకుండా చెంగారెడ్డి పల్లె సమీపంలోని గోడౌన్ వద్ద ఆపి లారీలో ఉన్న సరుకును అక్కడే వదిలేసి అందులో ఉన్న ముగ్గురు వ్యక్తులు పరారయ్యే ప్రయత్నాలు చేశారు. పోలీసులు పారిపోతున్న వారిని పట్టుకుని మినీ లారీ తో సహా రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వారు తిరుపతి జిల్లా కొట్టంపాడు మండలం చిలకల వారి కండ్రిక గ్రామం కు చెందిన సి రాజ(20), గురువేంద్ర (24) చల్ల గోపాల్, వైశ్యరి (26) పోలీసులు నిర్ధారించారు. శ్రీకాళహస్తి చెందిన మణి అనే వ్యక్తి ఆదేశాలతో రేషన్ బియ్యాన్ని గ్రామస్తుల వద్ద నుంచి తక్కువ ధరకు కొని చంగారెడ్డిపల్లికి అక్రమంగా తరలించి గోదాముల్లో ఉంచి అక్కడనుండి ఎక్కువ రేటుకు చెన్నైలో అమ్ముతున్నట్లు అంగీకరించారని పోలీసులు తెలిపారు....

## గణనాధుని సన్నిధిలో ఛత్తీస్‌ఘడ్ సీఎం సతీమణి



కాణిపాకం, జూన్ 30 ప్రభాతవార్త: ఛత్తీస్‌ఘడ్ రాష్ట్ర సీఎం విష్ణుదేవ్ సాయ్ సతీమణి కౌసల్య సాయి మంగళవారం కుటుంబసమేతంగా కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ దర్శనార్ధం వచ్చిన ఆయనకు ఆలయ ఈఓ కె.పెంచల కిషోర్, అర్చకులు ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం ఆయన స్వామివారి సేవలో పాల్గొన్నారు. అలాగే ఆయన శ్రీవీరాంజనేయస్వామి ఆలయం నవగ్రహ ఆలయంలో కూడా ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఆయనకు ఆలయ వేద మండపంలో ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థ, ప్రసాదాలను, చిత్రపటాలను అందజేశారు. ఈకార్యక్రమంలో ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, ప్రోటోకాల్ ఏఈఓ ధనపాల్, సూపరెండెంట్ కోదండపాణి, కాణిపాకం ఎస్సై నరసింహులు, జిల్లా బిజెపి అధ్యక్షుడు జగదీశ్వరనాయుడు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంకితభావంతో విధుల నిర్వర్తించడంతో... శాఖలకు గుర్తింపు

**- జిల్లా రెవెన్యూ అధికారి మోహన్‌కుమార్**



చిత్తూరు, జూన్ 30 ప్రభాతవార్త: అంకితభావంతో విధులు నిర్వర్తించి తమ శాఖలకు గుర్తింపు తీసుకువచ్చారని మంగళవారం రిటైర్డ్ అయిన పట్టుపరిశ్రమల శాఖ జెడి పద్మమ్మ, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి శంకరన్, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి మూర్తిలను ఉద్దేశించి జిల్లా రెవెన్యూ అధికారి మోహన్‌కుమార్ పేర్కొన్నారు. కలెక్టరేట్‌లో మంగళవారం పదవి విరమణ చెందుతున్న ముగ్గురు జిల్లా అధికారులకు జిల్లా హెచ్‌ఓడిల సంఘం అధ్యక్షులు వెంకటరమణ ఆధ్వర్యంలో డిఆర్‌ఓ మోహన్‌కుమార్ అధ్యక్షతన ఆత్మీయ, వీడ్కోలు, అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్‌ఓ మాట్లాడుతూ పదవి విరమణ పొందుతున్న ముగ్గురు జిల్లా అధికారులు తమ శాఖల్లో ఎంతో నిబద్ధత, క్రమశిక్షణ, ప్రజాసేవకు అంకిత భావంతో విధులు నిర్వర్తించి శాఖలకు మంచి గుర్తింపు తీసుకువచ్చారన్నారు. ఉద్యోగ జీవితంలో రిటైర్డ్‌మెంట్ స్థాయి నుండి అంచెలు అంచెలుగా ఎదిగి ఉన్నత స్థానాలకు చేరుకుని విశిష్ట సేవల అనంతరం పదవీ విరమణ పొందడం ఆదర్శప్రాయ మన్నారు. ఈ సందర్భంగా రిటైర్డ్ అయిన ముగ్గురు అధికారులకు డిఆర్‌ఓ మోహన్‌కుమార్ శాలువ కప్పి సత్కరించి జ్ఞాపికలు అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, వివిధ శాఖల అధిపతులు, కలెక్టరేట్ సిబ్బంది, ఉద్యోగులు, పదవి విరమణ పొందిన అధికారుల కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బోధనలో నిరక్ష్యం వహిస్తే వేటు తప్పదు

**-హెచ్‌ఎంతో సహా నలుగురు టీచర్లకు నోటీసులు !**



తిరుపతి విద్య, జూన్ 30 ప్రభాతవార్త: విధుల నిర్వహణలో తీవ్ర నిరక్ష్యం ప్రదర్శించిన ఐదుగురు ఉపాధ్యాయులకు తిరుపతి జిల్లా విద్యాశాఖాధికారి (డీఈఓ) కె.వి.ఎన్. కుమార్ షోకాజ్ నోటీసులు జారీ చేశారు. రైల్వే కోడూరు మండల పరిధిలోని ఎంపీపీఎస్ కోడూరు మెయిన్ పాఠశాలను జిల్లా విద్యాశాఖాధికారి మంగళవారం నాడు ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా పాఠశాల నిర్వహణ, విద్యా ప్రమాణాలు, విద్యార్థుల నమోదు, బోధనఅభ్యసన ప్రక్రియలను ఆయన సమగ్రంగా పరిశీలించారు. ఈ తనిఖీల్లో పాఠశాల నిర్వహణలో పలు తీవ్రమైన లోపాలు బయటపడ్డాయి. ముఖ్యంగా పాఠశాలలో విద్యార్థుల నమోదు పెంపుదలకు ఎటువంటి కార్యాచరణ ప్రణాళిక రూపొందించకపోవడం, నమోదు తగ్గడానికి గల కారణాలపై సరైన వివరణ లేకపోవడం, విద్యార్థుల అభ్యసన ఫలితాలు ఆశించిన స్థాయిలో లేకపోవడాన్ని డీఈఓ తీవ్రంగా పరిగణించారు. దీనితో పాటు ఉపాధ్యాయులు తరగతి బోధన, విద్యా పర్యవేక్షణలో లోపాలు కలిగి ఉండడం, విద్యార్థుల క్లాస్‌వర్క్, హోమ్‌వర్క్, వర్క్‌బుక్‌లను క్రమం తప్పకుండా పరిశీలించకపోవడం వంటి బాధ్యతారాహిత్యాన్ని గుర్తించి సదరు ప్రధానోపాధ్యాయుడితో పాటు నలుగురు ఉపాధ్యాయులకు నోటీసులు జారీ చేశారు. ఇటువంటి నిరక్ష్య వైఖరి ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని డీఈఓ స్పష్టం చేశారు. నిర్ణీత గడువులోగా వివరణ ఇవ్వని పక్షంలో ఆంధ్రప్రదేశ్ సివిల్ సర్వీసెస్ (సీసీఏ) నిబంధనలు-1991 ప్రకారం తదుపరి శాఖాపరమైన క్రమశిక్షణ చర్యలు ఉంటాయని జిల్లా విద్యాశాఖాధికారి డీఈఓ కె.వి.ఎన్.కుమార్ హెచ్చరించారు.

## జాతీయ స్థాయిలో...యస్వీయూ 11వ ర్యాంకు కైవసం



తిరుపతి విద్య, జూన్ 30 ప్రభాతవార్త: యస్వీయూ జాతీయ స్థాయిలో మరో అరుదైన గుర్తింపును సొంతం చేసుకుంది. దేశంలోనే ప్రతిష్టాత్మకమైన ఇండియన్ ఇన్‌స్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్ ఇండియా యూనివర్సిటీ ర్యాంకింగ్స్ 2025లో యస్వీయూ జాతీయ స్థాయిలో 11వ ర్యాంకును కైవసం చేసుకుంది. దేశవ్యాప్తంగా ఉన్న రాష్ట్ర విశ్వవిద్యాలయాల సెమీఅర్బన్ , గ్రామీణ ప్రాంత విభాగంలో 969.63 అద్భుతమైన ఓవరాల్ ఇన్‌స్టిట్యూషనల్ స్కోర్ సాధించి ఉన్నత విద్యారంగంలో వర్సిటీ సరికొత్త మైలురాయిని అధిగమించింది. ఐఆర్‌ఎఫ్ సంస్థ ప్లేస్‌మెంట్ పనితీరు, బోధనా నాణ్యత, వనరులు, పరిశోధనలు, పరిశ్రమల అనుసంధానం , అంతర్జాతీయ దృక్పథం వంటి వివిధ సమగ్ర అంశాలను అంచనా వేసి ఈ ర్యాంకును ఖరారు చేసింది.ఈ విజయంపై వర్సిటీ ఉపకులపతి ఆచార్య టాటా నరసింగరావు హర్షం వ్యక్తం చేస్తూ, జాతీయ స్థాయిలో 11వ ర్యాంకు సాధించడం విశ్వవిద్యాలయానికి గర్వకారణమన్నారు.ఈ విజయం వెనుక అధ్యాపక బృందం, పరిశోధకులు, విద్యార్థులు, సిబ్బంది, పూర్వ విద్యార్థుల సమిష్టి కృషి, అంకితభావం ఉన్నాయని కొనియాడారు. రెక్టార్ ప్రొ. సి.హెచ్. అప్పారావు మాట్లాడుతూ, ఈ అద్భుతమైన గుర్తింపు వర్సిటీ అకడమిక్ శ్రేష్ఠతకు, నాణ్యమైన పరిశోధనలకు నిదర్శనమన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య ఎం. భూపతి నాయుడు మాట్లాడుతూ, విద్యా, పరిశోధన మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడం, ఉత్తమ పాలనా పద్ధతుల వల్లే ఈ గౌరవం దక్కిందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చినందుకు వర్సిటీ పరిపాలన విభాగం అధ్యాపకులకు, సిబ్బందికి , విద్యార్థులకు అభినందనలు తెలిపింది.సకాలంలో సమర్పించి కృషి చేసిన రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ డీన్ ఆచార్య నరసింహను ప్రత్యేకంగా అభినందించారు.

## పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం... ఆంగ్లశాఖలో సదస్సు



తిరుపతి,జూన్ 30ప్రభాతవార్త: దళిత సాహిత్యం నాగరికతా సంబంధితమా? సమకాలీనమా?” అనే అంశంపై హైదరాబాద్‌లోని ఇంగ్లీష్ ఫారిన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీ ఆచార్యులు కె. సత్యనారాయణ ప్రత్యేక ఉపన్యాసాన్ని నిర్వహించారు. మంగళవారం ఉదయం దళిత అధ్యయనాలు, సాంస్కృతిక అధ్యయనాలు భారతీయ మేధో సంప్రదాయాల రంగాల్లో విశిష్ట పండితుడైన ప్రొఫెసర్ కె. సత్యనారాయణ, భారతదేశంలో కులవ్యవస్థ, సాహిత్యం, సామాజిక న్యాయ చర్చల అవగాహనకు విశేషమైన కృషి చేశారు. ఈ ఉపన్యాసంలో దళిత సాహిత్యంపై సుదీర్ఘంగా వివరించారు. దళిత రచనల పరిణామక్రమం, వాటి జ్ఞానమీమాంసాత్మక పునాదులు, భారతీయ సమాజం సాహిత్య అధ్యయనాల్లో వాటి పరివర్తనాత్మక పాత్రపై విమర్శనాత్మక చర్చకు ఈ ఉపన్యాసం వేదికగా నిలిచింది. ఈ కార్యక్రమంలో ఆంగ్లశాఖ అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు విద్యార్థినులు పాల్గొన్నారు.

# సూళ్ళూరుపేట డివిజన్

## బిఎల్వోలు పారాలు ఇవ్వలేకపోతున్నారు



వెంకటగిరి, జూన్ 30 ప్రభాతవార్త: ఓటర్లు ఎక్కువమంది ఉన్న కారణంగా బిఎల్వోలు తక్కువ మంది ఉన్నందున పారాలను ఇంటికి వెళ్లి అందించలేక పోతున్నట్లు వైసిపి నియోజకవర్గ ఆర్టిఐ విభాగం అధ్యక్షులు ఆరిశంకరయ్య తెలిపారు. తహసిల్దార్ పి శిరీషకు ఆయన సర్ సమస్యలపై ఫిర్యాదు చేశారు. 14వ వార్డులో ముత్తురాజుపాలెం, ధర్మాపురం, బొగ్గుల మెట్ట ప్రాంతాల్లో నేటికీ సర్ అంది లేకపోతున్నట్లు తెలిపారు. సర్ వారాల పంపిణీ భర్తీ తదితర గడువు 15 రోజులు మాత్రమే ఉందని తెలిపారు. పారాల పంపిణీ 60 శాతం కూడా దొరకలేదన్నారు. చర్యలు తీసుకొని త్వరగా పూర్తి చేయాలని తహసిల్దార్ విజ్ఞప్తి చేశారు.

## ఫిర్యాదులను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తాం



వెంకటగిరి, జూన్ 30 ప్రభాతవార్త: జనసేన పార్టీ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో జనవాణి కార్యక్రమాన్ని ఆ పార్టీ నాయకులు నిర్వహిఎంచారు. జనవాణి కార్యక్రమంలో సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను కమిషనర్, తహసిల్దార్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని తెలిపారు. జనవాణి కార్యక్రమానికి మంచి స్పందన లభిస్తున్నట్లు చెప్పారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై ఉన్న నమ్మకంతో సమస్యలపై అనేక మంది వచ్చి ఫిర్యాదులు చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు తోట రమేష్, జై కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సీఈఓ లక్ష్మిప్రసాదరావుకు ఘన సన్మానం



చిట్టమూరు, జూన్ 30 ప్రభాతవార్త : చిట్టమూరు రైతు సహకార సంఘంలో సుదీర్ఘ కాలం పాటు సేవలు అందించిన సీఈవో లక్ష్మిప్రసాదరావుకు ఘన సన్మానం లభించింది. మంగళవారం పదవి విరమణ కార్యక్రమం అత్యంత హట్టహాసంగా ముగిసింది. సందర్భంగా సహకార సంఘం అధ్యక్షులు గుండుబోయిన కస్తూరయ్య ఆధ్వర్యంలో లక్ష్మిప్రసాద్‌కు సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. మండల తెదేపా కన్వీనర్ గణపర్తి కిషోర్ నాయుడుతో పాటు పలు సంఘాల సీఈఓలు, రాజకీయ ప్రముఖులు ప్రసాదరావు సేవలను గురించి కొనియాడారు. ముఖ్యంగా చిట్టమూరు మండలంలో చిట్టమూరు సహకార సంఘం పురుడుపోసుకున్న నేపథ్యంలో ఇక్కడే తన ఉద్యోగ బాధ్యతలను 40 సంవత్సరాలుగా చిట్టమూరు పరిసర ప్రాంతంలోని 44 గ్రామాల రైతులకు తమ సంఘం ద్వారా విశేష సేవలను అందించినట్లు వారి ఈ సందర్భంగా కొనియాడారు.క్రమంలో పలువురు సీఈఓ లక్ష్మి ప్రసాదరావు, శారదాంబ దంపతులను గజమాలలు, శాలువాలు, పలు రకాల కానుకలతో సన్మానించి సత్కరించారు. కార్యక్రమంలో కిషోర్ నాయుడు, చైర్మన్ కస్తూరయ్య, రాజేష్ రెడ్డి, రషీద్ భాయ్, చెంచు రామాచారి, మధు రెడ్డి,మాజీ చైర్మన్ మేరగల మధుసూదన్, గోపాల్ నాయుడు, బాబు నాయుడు, మాజీ సహకార సంఘం అధ్యక్షులు వేదనపర్తి రాజగోపాల్ రెడ్డి, బషీర్ ఖాన్, సురేష్, గూడూరు ఎస్ డి ఎల్ సి సీనియర్ ఇన్స్పెక్టర్ ఆమోస్, ఉదయగిరి ఎస్‌డిఎల్‌సిఓ శ్రీనివాస్ రెడ్డి కోట, వాకాడు, గూడూరు, నాయుడుపేట, సూళ్లూరుపేట, సంఘ సీఈఓలు, బ్యాంక్ మేనేజర్లు, సూపర్వైజర్లు తోపాటు స్థానిక సహకార సంఘం సిబ్బంది ఉన్నారు.

## హక్కులకు భంగం కల్పించే వారిపై చట్టరీత్యా చర్యలు




బాలాయపల్లి, జూన్ 30 ప్రభాత వార్త: మానవ హక్కులకు భంగం కల్పించే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తహసిల్దార్ శ్రీనివాసులు తెలిపారు. మన్నూరు ఎస్సీ కాలనీలో సివిల్ రైట్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. భారత చట్టంలో మానవహక్కులకు పూర్తి స్వేచ్ఛ ఉందని తెలిపారు. చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. మానవ హక్కులకు భంగం కలిగించే వారిపై చర్యలు తీసుకో వచ్చు నని ఎంపీడీవో నారాయణ తెలిపారు. ఇంకా పలు సూచనలు సలహాలు ఇచ్చారు. సమావేశంలో ఏపీవో జ్యోతి, మ్యాట్రిన్ చెంచు రత్నమ్మ తదితరులు పాల్గొన్నారు.


**CHANGE OF SURNAME**

I,**JABEEN PATHAN** (Old Name), W/o PATAN AYUB KHAN, R/at D.No. 8-127-A, Kaikala Street, Kothapet, Srikalahasti, Tirupati Dist, AP-517 644, have changed my name to **PATAN JABEEN** (New Name), W/o PATAN AYUB KHAN, for all purpose, Henceforth, I shall be known as **PATAN JABEEN.**

**CHANGE OF SURNAME**

I,**PATHAN AYUB KHAN/ AYOUB KHAN PATAN** (Old Name), S/o AZEES KHAN PATHAN, R/at D.No. 8-127-A, Kaikala Street, Kothapet, Srikalahasti, Tirupati Dist, AP-517 644, have changed my name to **PATAN AYUB KHAN** (New Name), S/o P.AZEES KHAN, for all purpose, Henceforth, I shall be known as **PATAN AYUB KHAN.**


## గుర్తు తెలియని మృతదేహం

చిత్తూరు, జూన్ 30 ప్రభాతవార్త:

చిత్తూరు వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కట్టమంచి ప్రాంతంలోని ఓ కొబ్బరి తోటలో సుమారు 60 సంవత్సరాలు వయస్సు వున్న గుర్తు తెలియని పురుష మృతదేహం పడివుంది. స్థానికులు మంగళవారం తెల్లవవారుజాము ఈ విషయంను గుర్తించడంతో పోలీసులకు సమాచారం అందజేయడంతో పోలీసులు వచ్చి మృతదేహంను పరిశీలించారు. పోలీసుల ప్రాథమిక విచారణలో మృతి చెందిన వ్యక్తి తమిళ భాషా మాట్లాడే వ్యక్తిగా గుర్తించడం జరిగింది. ఈ మేరకు ఇన్స్‌పెక్టర్ చిన్నపెద్దయ్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


**పత్రికా ప్రకటన** తిరుపతి, తేదీ: 30-06-2026

ప్రజలకు తెలియజేయునది ఏమనగా, CCLA"s Ref. No. Settle-II(2)/13120/2024, తేదీ: 25062026 ప్రకారం, తిరుచానూరు గ్రామ పరిధిలోని సర్వే నెం. 388/2P మరియు 398/12ఠ భూములకు సంబంధించిన సువో మోటో రివిజన్ పిటిషన్ పై విచారణ 02072026 (గురువారం) ఉదయం 11:00 గంటలకు, భూ పరిపాలన ప్రధాన కమిషనర్ కార్యాలయం, APIIC టవర్స్, మంగళగిరిలోని కమిషనర్ (అప్పీల్స్) గారి ఎదుట నిర్వహించబడును. కావున, పై సర్వే నెంబర్లకు సంబంధించిన భూయజమానులు, హక్కుదారులు, ఆసక్తిగల వ్యక్తులు మరియు సంబంధిత పక్షాలు నిర్ణీత తేదీ, సమయానికి స్వయంగా లేదా తమ న్యాయవాది/ చట్టబద్ధ ప్రతినిధి ద్వారా విచారణకు హాజరుకావలెను.నిర్ణీత సమయంలో హాజరు కాని పక్షంలో, అందుబాటులో ఉన్న రికార్డుల ఆధారంగా విచారణ నిర్వహించి, నిబంధనల ప్రకారం తగిన నిర్ణయం తీసుకోబడును. జారీ చేసిన వారు, మండల తహశీల్దారు, తిరుపతి గ్రామీణ మండలం, తిరుపతి జిల్లా.

Advt



పదవీ విరమణ శుభాకాంక్షలు

శ్రీ యర్రసాని జ్ఞానకొండారెడ్డి గారు, జూనియర్ కళాశాల నందు రికార్డు అసిస్టెంట్‌గా పదవీ విరమణ పొందిన సందర్భంగా వారికి ఇవే మా హృదయపూర్వక శుభాకాంక్షలు....,

శ్రీమతి & శ్రీ యర్రసాని జ్ఞానకొండారెడ్డి
రికార్డు అసిస్టెంట్
జూనియర్ కళాశాల, చవటగుంట,
వెదురుకుప్పం మండలం

యర్రసాని కుటుంబ సభ్యులు

**శ్రీకాళహస్తి పురపాలక సంఘము**

ఆర్.ఓ.సి.నెం.319/ఎ1/202 **ప్రకటన** తేది 30-06-2026

శ్రీకాళహస్తి పురపాలక సంఘమునకు సంబంధించిన పి.యం.ఆర్.షాపింగ్ కాంప్లెక్స్ (వై.ఎస్.ఆర్.సర్కిల్) నందు షాపు రూము **3, 34, 35** మరియు **38** మునిసిపల్ షాపింగ్ కాంప్లెక్స్ కొత్తపేట (బస్ స్టాండ్ రోడ్డు) నందలి షాపు నెం.**21**, పి.యం.ఆర్. షాపింగ్ కాంప్లెక్స్ (సినిమా వీధి) నందలి షాపు రూము నెం.**7, 41, 43, 45, 46** మరియు **47** గదులకు మరు బహిరంగ వేలము తేది: **09-07-2026** ఉదయం **11.00** గంటలకు పురపాలక సంఘ కార్యాలయము నందు బహిరంగ వేలము నిర్వహించబడును. సదరు వేలము నందు కమిషనరు వారిచే గానీ లేదా వారి అనుమతి పొందిన వారిచే గాని వేలము పాట నిర్వహించబడును. వేలము పాట ఖరారు చేయుటకు లేదా నిరాకరించుటకు కమిషనరు మరియు కౌన్సిల్ వారికి పూర్తి అధికారము కలదు. బహిరంగ వేలము నందు పాల్గొను వారు వేలము షరతులకు లోబడి బహిరంగ వేలము నందు పాల్గొనుటకు దరావత్తు సొమ్ము అంగడి గది ఒక్కొక్కటి రూ.**50,000/-**లను మునిసిపల్ కమిషనరు, శ్రీకాళహస్తి పురపాలక సంఘము వారి పేరున డి.డి రూపములో చెల్లించి మరియు శ్రీకాళహస్తి పట్టణ పరిధిలోని ఆస్తికి రూ.**50,00,000/-**లకు ఒరిజినల్ సాల్వెన్సీ సర్టిఫికెట్‌తో జతపరచి తేది: **08-07-2026** సాయంత్రము **4.00**గంటల లోగా రెవెన్యూ భాగము నందు సమర్పించి బహిరంగ వేలము నందు పాల్గొనవలెను.

కమిషనరు, శ్రీకాళహస్తి పురపాలక సంఘము